ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఏప్రిల్ 15, 2026 | సంపుటి - 22 | సంచిక 197 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు



### గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్

### తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 14(నినాదం):** తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే.

2



## బీహార్ సిఎంగా సమ్రాట్ చౌధరీ ఎంపిక

- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్
- సిఎం పదవికి నితీశ్ రాజీనామా

2

## సమ్మె యోచన విరమించండి

### మా తలుపులు తెరిచే ఉన్నాయి

### ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వినతి



2

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

## డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

- దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు



- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట
- దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2

## దేవుడు పంపించాడని సైతాన్ దగ్గరికి వెళ్లాడు

- జీవన్ రెడ్డిని మేము ఎప్పుడూ తక్కువ చూడలే..
- జగిత్యాల కాంగ్రెస్ నాయకులతో సీఎం రేవంత్

వివరాలు 2

## కొండంత పని చేస్తున్నాం.. గడప గడపకూ చెప్పండి!



ఖమ్మం ప్రతినిధి, (నినాదం):

వివరాలు 2లో..

- అధికారం లేక విపక్షం విలవిల.. నిప్పు తొక్కిన కోతుల్లా ప్రవర్తన
- ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే ప్రజా పాలన సాధ్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటన

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కాకుండా.. ఓ ఉద్యమంగా స్వీకరించాలి



### తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి

**కామారెడ్డి, ఏప్రిల్ 14:(నినాదం బ్యూరో):** అరైవ్ అలైవ్" రహదారి భద్రత కాకుండా ఓ ఉద్యమంగా స్వీకరించాలని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాభారతిలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిధిగా, ఐజి చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు.

## డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు అవకాశాలు

### మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మహిళా సాధికారతకు వీహబ్ కీలక వేదిక
- టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగాలకు మార్గం
- టిఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఆధునిక విద్య
- వీహబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 14 (నినాదం):** మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీ-హబ్‌ను ప్రారంభించారు.

తరువాయి 2లో..



## దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వం

### అంబేడ్కర్‌కు ప్రధాని మోడీ నివాళులు

**న్యూఢిల్లీ, నినాదం:** డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన కృషి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.

## గురుకులాల్లో మరణ మృదంగం

- అయినా రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవట్లే..
- అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కెటిఆర్

2

**హైదరాబాద్, (నినాదం):** గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆరఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం

- క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి
- భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు



వివరాలు 5లో..

**అమరావతి, నినాదం:** రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను మంగళవారం అమరావతిలోని ఎసఆరఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

- వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు
- 10 మంది కార్మికులు మృత్యువాత

2

**రాయపూర్, నినాదం:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

## భానుడి భగభగ

### తెలంగాణలో మండుతున్న ఎండలు

### పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

2

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.



## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?



- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర, రాహుల్, ప్రియాంక ఎక్కడకి పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

2

**న్యూఢిల్లీ, నినాదం:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు.

## పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు



వివరాలు 5లో..

- ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం
- జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి

## పదెకరాల మొక్కజొన్న పంట దగ్ధం

### పొలంలో అగ్నిప్రమాదం

2



నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు పదెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది.

## అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎలఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళ వారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## గురుకులాల్లో మరణ మృదంగం

ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్ల వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్ల బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బీహార్ సిఎంగా సమ్రాట్ చౌధరీ ఎంపిక

**పాట్నా, నినాదం:**

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళ వారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

న్యూఢిల్లీ : రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ' బిల్లులో సవరణలు ప్రవేశ పెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. వి□రంతా వి□ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## సమ్మె యోచన విరమించండి

హైదరాబాద్, నినాదం:

ఆర్టీసీ పరిరక్షణ ` ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## దేవుడు పంపించాడని సైతాన్ దగ్గరికి వెళ్లాడు



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం):**

మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మేము ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదు మొండి పట్టుదలతో పార్టీని దేవుడు పంపించాడని సైతాన్ వద్దకు వెళ్లడం ఎంతవరకు ఫోన్ చేస్తుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో మంగళవారం జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పరిస్థితిలో తెలుసుకోవడం కోసం మీతో సమావేశమయ్యానని మేం ఎప్పుడూ జీవన్ రెడ్డి తక్కువ చేసి చూడలేదు.. ఆయన మర్యాదను తగ్గించేలా మాట్లాడలేదని అన్నారు.ఆయన గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించలేదన్నారు.2023 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం అంతా కష్టపడ్డామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయన్ను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించామన్నారు.కానీ ఆయన నిజామాబాద్ నుంచి పోటీ చేస్తానని కోరినా పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన వారికే టికెట్లు ఇచ్చామన్నారు. భవిష్యత్ లో ఆయనకు, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్ కు హామీ ఇచ్చినా వినలేదన్నారు.

మొండి పట్టుతో జీవన్ రెడ్డి గారు పార్టీ వీడారన్నారు 40 ఏండ్లు ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను మోసం చేసి... దుర్మార్గుడైన కెసిఆర్ తో జతకట్టారన్నారు.జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి కేసీఆర్ దగ్గర చేతులు కట్టుకుని నిలబడటం అత్యంత బాధాకరమన్నారు.జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని జీవన్ రెడ్డి గారు కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారన్నారు.ఆయన వయసుకు,అనుభవానికి ఇది తగదన్నారు.ఈనాటికీ నేను ఆయన గౌరవానికి భంగం కలిగేలా ఒక్క మాట మాట్లాడలేదన్నారు.కుట్రలను తిప్పి కొట్టాలని మనం ప్రయత్నం చేస్తుంటే... ఆయన వెళ్లి అక్కడ చేరారన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే నిలబెట్టడం తప్పా..అన్నారు.

నేను చేస్తుంది మంచో చెడో మీరే ఆలోచించండి అన్నారు.ఎవరు ఏమిటి అన్నది కాలమే నిర్ణయిస్తుందన్నారు. అండగా నిలబడండి... మళ్లీ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొద్దామన్నారు. ధైర్యంగా ఉండండి... త్వరలోనే కార్యకర్తలను కలిసేందుకు జగిత్యాలకు వస్తఅన్నారు. అంతా కలిసికట్టుగా జగిత్యాలను అభివృద్ధి చేసుకుందమన్నారు.జగిత్యాల కు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కాకుండా.. ఓ ఉద్యమంగా స్వీకరించాలి





ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో డిజిపి శివధర్ రెడ్డి ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. బైక్‌పై ప్రయాణించే సమయంలో ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అంతేకాకుండా 4–5 సంవత్సరాల చిన్నారులకు కూడా హెల్మెట్ పెట్టడం చాలా ముఖ్యం అని సూచించారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా పక్కన కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇది ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. డిఫెన్స్ డ్రైవింగ్ (Defensive Driving) గురించి అవగాహన కల్పిస్తూ, ముందుచూపుతో, జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. "అరైవ్ అలైవ్" అనే సందేశాన్ని ఉద్దేశిస్తూ, ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తే ఇంటి నుండి బయటకు వెళ్లిన వారు సేఫ్ గా ఇల్లు చేరుకుంటారని, ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. "ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం – సమాజంలో ప్రమాదాలను అరికడదాం" అనే సందేశంతో ముందుకెళ్యాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సుమారు 300 మందికి హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ట్రక్కులు, లారీలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, 161 మందికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ అందిస్తున్న నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వంకాయల రవి 50 మందిని రక్షించిన సందర్భంగా డీజీపీ చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పోలీస్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

హైదరాబాద్ :దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## కొండంత పని చేస్తున్నాం.. గడప గడపకూ చెప్పండి!

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటన**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం):**

"గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు.. కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం. కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు.

**కార్యకర్తలే ఈ ప్రభుత్వానికి పునాది**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

**ప్రతిపక్షాల మాయమాటలను తిప్పికొట్టాలి**

పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

**వేడుకగా ప్రమాణ స్వీకారం**

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు అవకాశాలు



ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,వీ–హబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లి కి వీ–హబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు.మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి సి.ఈ.ఓ,స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీ–హబ్ పనిచేస్తుందని అన్నారు. గత రెండేళ్లుగా వీ–హబ్ సీ.ఈ.ఓ.సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు.టి–ఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు.ఇప్పటికే గ్రామాలకు టి–ఫైబర్ చేరిందని,త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు.రోబోటిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ఇవి విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు.పిల్లలు చిన్న వయసులోనే ఏ.ఐ,టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం,పెద్దపల్లి,మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యం కాకపోవడంతో,ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు.ఏ.టి.సి,సెంటర్లు,టాస్క్ వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యంతోనే ప్రారంభించామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వైఎస్సార్ కాలంలో మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి సాధించామని, ఇప్పుడు అదే విధంగా కోటీశ్వరులుగా చేస్తామని అన్నారు.ఎస్.హెచ్. జి.లకు ఇచ్చే బ్యాంక్ లింకేజ్ రుణాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.వీ–హబ్ ద్వారా ఎస్. హెచ్.జి.ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని,అదే ఉత్సాహాన్ని వీ–హబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. పెద్దపల్లిలో వీ–హబ్‌ను విజయవంతం చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో సుమారు 91 వేల మహిళలు ఉన్నారని,వారు వివిధ రకాల ఉత్పత్తులు,ఆహార పదార్థాలు, నూనెలు తయారు చేస్తున్నారని తెలిపారు.ఈ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ–హబ్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.రామగుండం పట్టణ ప్రాంతం ఎక్కువగా ఉండడంతో ప్రతి ఇంట్లో చదువుకున్న యువత ఉన్నప్పటికీ నిరుద్యోగం సమస్య ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ,ఎస్.హెచ్.జి, ఉత్పత్తులకు బ్రాండింగ్,మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.

రామగుండంలో జెన్కో కు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్,వీ హబ్ సీఈఓ సీత,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## భానుడి భగభగ

మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## పదెకరాల మొక్కజొన్న పంట దగ్ధం

నంద్యాల, నినాదం:

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కంబాలపల్లె గ్రామ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు పదెకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది. చేతికి వచ్చిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. స్థానికులు, అధికారుల సమాచారం ప్రకారం.. పొలంలో మొక్కజొన్న కోత పూర్తయిన తర్వాత కింద రాలిపోయిన కంకులను ఏరుకునేందుకు చంద్రకళ అనే మహిళ ప్రయత్నించింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న చొప్పను తొలగించడానికి ఆమె నిప్పంటించింది. అయితే, గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాలకు వేగంగా విస్తరించాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న మరిన్ని పొలాలకు మంటలు వ్యాపించకుండా నివారించగలిగారు. అప్పులు చేసి సాగు చేసిన పంట కాలిపోవడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, పరిహారం అందించి ఆదుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం, వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పొలాల్లో చెత్తను కాల్చడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. చిన్న అజాగ్రత్త పెద్ద ఆస్తి నష్టానికి దారితీస్తుందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?



ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో వి డియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రా ల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# అగ్నిమాపక సేవల వారోత్సవం ప్రారంభం

## అగ్ని భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు కీలకం




**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 14 (నినాదం):** అగ్నిమాపక సేవల వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అగ్ని భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు తెలిపారు. మంగళ వారం జరిగిన వారోత్సవ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పలు ప్రదేశాల్లో మాక్ డ్రిల్లులు, అవగాహన ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 1944 సంవత్సరంలో బాంబే నగరంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు "అగ్నిమాపక సేవల వారోత్స వం"ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, సినిమా థియేటర్లు, మాల్స్ మరియు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో మాక్ డ్రిల్లులు చేపట్టనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్లులు నిర్వహించే ప్రదేశాల్లో పాంప్లెట్లు, బ్రోచర్లు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తారని, గృహాలు, కార్యాలయాల్లో తీసుకోవాల్సిన అగ్ని భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమాలు, అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. మంగళవారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అగ్నిమాపక సేవల వారోత్సవాల పాంప్లెట్లు, పోస్టర్లను ఆవిష్కరించి వారోత్సవాన్ని ప్రారంభించారు. గత సంవత్సరం (2025)లో సంగారెడ్డి జిల్లాలో మొత్తం 576 అగ్ని ప్రమాదాలు సంభవించగా, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించి వాటిని అదుపులోకి తెచ్చారని ఆయన తెలిపారు. ఈ ప్రమాదాలలో సుమారు రూ. 5.08 కోట్ల ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, సుమారు రూ. 5.09 కోట్ల విలువైన ఆస్తిని రక్షించడంతో పాటు 63 మంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని , అలాగే ప్రమాద ప్రాంతానికి అనవసరంగా చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ వారోత్సవాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలందరూ సహకరించవలసిందిగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు కోరారు.

**IKF Home Finance**

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఈక్వినాక్స్ బై ఫినిక్స్ - టవర్ 3, 10 వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ- 500 081.

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారులు రుణ ఖాతా నెం. పేరు | సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | Lan : LNWRG02823-240008863 1. శ్రీ/ శ్రీమతి సయ్యద్ షమీమ్ 2. శ్రీ/ శ్రీమతి సయ్యద్ నవాజ్ అహ్మద్ 3. శ్రీ/ శ్రీమతి సయాద్ రఫీక్ **చిరునామా :** ఇం.నెం.17-8-84, కవిరాజ్ నగర్, రోడ్ నెం. 12, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ, ఇండియా -507003. **మరియు** శ్రీనివాసం, ఖమ్మం, ఫ్లాట్ నెం. 401, మూడవ అంతస్తు, గోదావరి బ్లాక్, జి.ఆర్.ఆర్. 507003. | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్ (రూరల్) అధికారం మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్‌లోని మరియు వరంగల్ సిటీ మరియు జిల్లా (అర్బన్), గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ జిల్లా (రూరల్), గీసుగొండ మండలం, ధర్మారం గ్రామం, పోతరాజుపల్లి రోడ్డు వద్ద జి.డబ్ల్యుఎంసి ఇం.నెం.36-2-42 (భాగము) గల ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఎం.టి. రూఫ్ ఇల్లు, ఖాళీ ప్రదేశంతో ఇంటి యొక్క మొత్తం విస్తీర్ణం 231.77 చ.గ.లు లేదా 193.78 చ.మీ.లు మరియు ప్లింత్ ఏరియా 765.00 చ.అ.లు సరిహద్దులు : తూర్పు : పోత రాజుపల్లి రోడ్, పడమర : పులిరాజు ఇంటి నెం.36-2-46, ఉత్తరం : గాదే శామ్యూల్ ఇం.నెం.36-2-41, దక్షిణం : జి.వంశీకి దాత బహుమతిగా ఇచ్చిన మిగిలిన ఇంటి భాగము. | తేది : 20.01.2026 నాటికి రూ. 10,06,544.42 (రూపాయలు పది లక్షల ఆరు వేల ఐదు వందల నలభై నాలుగు మరియు పైసలు నలభై రెండు మాత్రమే). | 10.04.2026. |
| 2. | Lan : LNKOD02824-250011411 1. శ్రీ/ శ్రీమతి సుభానీ షేక్ 2. శ్రీ/ శ్రీమతి షేక్ చాంద్ బీ 3. శ్రీ/ శ్రీమతి అక్రమ్ సయ్యద్ 4. శ్రీ/ శ్రీమతి షేక్ జానిమియా **చిరునామా :** ఇం.నెం.1-70/6, రామాపురం, నల్గొండ, తెలంగాణ, ఇండియా -508206. **మరియు** ఇం.నెం.1-70/ 6, బ్లాక్ నెం.01, అసెస్‌మెంట్ నెం.32073070931, రామాపురం, చిల్కూర్ - 508206. | సూర్యాపేట్ జిల్లా, చిల్కూరు మండలం, చిల్కూరు రెవెన్యూ పరిధి మరియు రామాపురం జి.పి. పరిధులలో బ్లాక్ నెం.1లోని 113 చ.గ.ల విస్తీర్ణపు సైట్‌లో నిర్మితమైన నెం.1-70/6 నివాసిత ఇల్లు. సరిహద్దులు : ఉత్తరం : రాయబారపు మంగమ్మ కొట్టం, దక్షిణం : అమృతం బిక్షం ఖాళీ ప్రదేశం, తూర్పు : జి.పి. బజార్, పడమర : జి.పి. బజార్. | తేది : 20.01.2026 నాటికి రూ. 7,68,062.62 (రూపాయలు ఏడు లక్షల అరవై ఎనిమిది వేల అరవై రెండు మరియు పైసలు అరవై రెండు మాత్రమే). | 10.04.2026. |

సం/-
ప్రదేశం : సూర్యాపేట్/ వరంగల్/ తెలంగాణ
తేది: 10.04.2026
అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ఆదర్శం

### టిజి ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 14(నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లాలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్మరణీయుడని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పదని, యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ధైర్యం, నమ్మకం తో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మాత్రమే కాక దేశ ప్రగతికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.


## ఇంటర్ పరీక్షలో తప్పాడని మనస్థాపం... యువకుడి అదృశ్యం



**జవహర్‌నగర్, ఏప్రిల్ 14 (నినాదం):** ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పాడని మనస్థాపం చెందిన ఓ యువకుడు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో పాత్లావత్ గోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. గోపాల్ కుమారుడు శ్రీ చరణ్( 17) ఈసీఐఎల్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో శ్రీ చరణ్ మూడు సబ్జెక్టులు తప్పాడు. దీంతో మనస్థాపన చెందిన శ్రీ చరణ్ ఈనెల 12న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నినాదం):** ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు, రాజ్యాంగ నిర్మతకు ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు,.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు, అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పలువురు నేతలు కొనియాడారు. మంగళవారం నార్సింగి సర్కిల్ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, దేశ గమనాన్ని మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్ గుడ్డి మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, కోట వేణు గౌడ్.నార్సింగి మార్కెట్ కమిటి చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ తో పాటు స్థానిక మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## నాయకులను ఘనంగా సత్కరించిన అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు



**అమీన్పూర్, ఏప్రిల్ 14,(నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం పండగ వాతావరణంలో జరిగాయి. అమీన్పూర్ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథుల సత్కారం: కార్యక్రమానికి విచ్చేసిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, ప్రమోద్ రెడ్డి, తలారి రాములు, కాటా సునీత రాజు గౌడ్, యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి అందరికీ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. యువతకు మార్గదర్శకం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు పలు సూచనలు చేశారు: ఆశయ సాధన: అంబేద్కర్ ఆశయాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, యువత తమ నిజ జీవితంలో ఆచరించాలని కోరారు. విద్యే ఆయుధం:శిక్షించు, పోరాడు, సంఘటించు" అన్న నినాదంతో ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమానత్వం కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే అంబేద్కర్ కలలుగన్న నవ సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ గ్రామ పెద్దలు కొల్లూరు యాదగిరి, దాస్ యాదవ్, నల మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, దుద్యాల ఆంజనేయులు,లింగం గౌడ్, జ్ఞనం ముదిరాజ్, తుమ్మల దేవేందర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, నిమ్మగల మహేష్, నరే గూడెం భూపాల్, జానకి వెంకటేష్, నిమ్మగల శేఖర్, అమీన్పూర్ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొని జై భీమ్ నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు. అసోసియేషన్ సభ్యులు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.

# అంబేద్కర్ కొందరివాడు కాదు.. అందరివాడు



## • నెక్నంపూర్‌లో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నినాదం):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన వ్యక్తి కాదని, ఆయన అందరివాడని వేణు అన్నారు. నార్సింగి సర్కిల్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు వై.వేణు కుమార్ మాట్లాడుతూ, నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే సాధ్యమవుతోందని కొనియాడారు. జ్ఞానమే ఆయుధం: ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఎన్నో అణచివేతలకు, వివక్షకు గురైనా వెనకడుగు వేయకుండా విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించి, దేశం గర్వించేలా రాజ్యాంగాన్ని అందించారని గుర్తుచేశారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని అంబేద్కర్ చెప్పిన మాటలను ఉటంకిస్తూ, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ ఎవరికీ తక్కువ కాదనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి ఒక్కరికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన జీవిత పాఠాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే రవికాంత్, బి. రాజు, కే.ధనరాజ్ కుమార్, నరేందర్,ఆనంద్ రావు వివిధ పార్టీల నాయకులు, సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్‌కు నీరాజనాలర్పించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్






## • మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
## • ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 14 (నినాదం):** దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ఉప్పల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈరోజు యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారన్నారు. కుల మత నిర్మూలన గావించి సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలోకీసర ఆర్డిఓరాజేష్ కుమార్, ఏసిపి వెంకట్ రెడ్డి, ఉప్పల్ ఎంఆర్ఓ పూల్ సింగ్, డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్డిఎం శివ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, కుల సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్

### టీయుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి



**ఎల్ బినగర్, ఏప్రిల్ 14 (నినాదం):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక, ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని,సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. జిల్లెల్ గూడ, అంబేద్కర్ నగర్, కమలానగర్, బాలాపూర్, బడంగ్పేట్ లో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీ యుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అపారమైన మేధస్సు,కుల నిర్మూలన పోరాటం,దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారాని,అంటరానితనాన్ని రూపుమాపి,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి,భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కవితా బాల్ రెడ్డి, బైగల్ల బాలమణి, శ్రీశైలం, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ కుమార్, వెంకటేష్ గౌడ్, సిద్దాల దశరథ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను, శేఖర్ రెడ్డి, పరుశురాం, సైదులు, ఓంకార్, యాదయ్య, బొబ్బిలి కిరణ్, సూరిబాబు, బిక్షపతి, లక్ష్మణ్, పోతురాజు, బాలకృష్ణ, రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్ యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా జైభీం నినాదం



**కొడంగల్, ఏప్రిల్14(నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు కొడంగల్ నియోజకవర్గ స్థాయిలో ఊరూరా ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో గ్రామ యువత కులమతాలకు అతీతంగా పాల్గొని జైభీం నినాదం పలికారు. నీలిరంగు జెండా లు ఎగురవేసి,కేక్ లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్ జీవిత ను,అందులోని ముఖ్య ఘట్టాలను గుర్తుకు తెచ్చుకున్నారు. పట్టుదల, ఆత్మాభిమానం, ఆత్మగౌరవం, అంబేద్కర్ జీవితంలో చెప్పుకోదగ్గ విషయాలని కొనియాడారు. చదువుతోనే అంబేద్కర్ అత్యున్నత స్థాయి కి ఎదిగారని, చదువు తో జ్ఞానం వస్తుందని, జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదని, జ్ఞానం జ్ఞానవంతులకే సమాజంలో సముచిత స్థానం దక్కుతుందన్నారు. కొన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాట సునీత రాజేష్ గౌడ్





**అమీన్పూర్, ఏప్రిల్ 14,(నినాదం) :** అమీన్పూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి కాట సునీత రాజేష్ గౌడ్ విచ్చేశారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి ఆమె వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి కాట సునీత రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తి: "భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి. ఆయన అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం."అణగారిన వర్గాల ఆశాజ్యోతి: "అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి."బిఆర్ఎస్ నిబద్ధత: "తెలంగాణ ప్రభుత్వం మరియు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తోంది. దళిత, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మా నాయకత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది."ఈ కార్యక్రమంలో అమీన్పూర్ గ్రామం కి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్థానిక కాలనీల అధ్యక్షులు, మహిళలు మరియు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్‌కు నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో అమీన్పూర్ పురవీధులు మారుమోగాయి.

## ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు 40000 రూపాయల విరాళం



**కొడంగల్, ఏప్రిల్ 14,(నినాదం):** ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు రూ"40000 లు విరాళం ఇచ్చి బొంరాస్ పేట్ మండల మాజీ వైస్ ఎంపిపి శేరినారాయణ రెడ్డి తన భక్తిని చాటుకున్నారు. ఎంపిటిసి పరిధిలోని లింగన్ పల్లి గ్రామస్తులు విరాళం అడగగా తన శక్తి మేరకు, భగవంతుని పై భక్తితో విరాళం ఇచ్చినట్లు నారాయణ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా లింగన్ పల్లి గ్రామస్తులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

## తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం... భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్14(నినాదం):**

రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎసఆరఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎసఆరఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.




టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అద▩ష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
రిజిస్టర్డ్ ఆఫీస్: 8/596, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి దేవాలయం దగ్గర, చేర్పు-త్రిప్రాయర్ రోడ్డు, త్రిప్రాయర్, తిస్సూర్, కేరళ-680567

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎంఎహెచ్ఓఎఫ్ఐఎన్")** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ **చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **వాస్తవంగా** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ | డిమాండ్ పంపిన నోటీసు తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవముగా స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | గూడెల్లుగార్ల చిన్నక్క, గూడెల్లుగార్ల గంగులయ్య & జమ్ముగల్ల నడిపి ఓబులేసు/ NLAP0036010604/ కడప | పిన్: 516203, ఆంధ్రప్రదేశ్, కడప, వైఎస్ఆర్ కడప జిల్లా, ఖాజీపేట పోస్ట్, ఖాజీపేట, రామాలయం దేవాలయం దగ్గర, ఖాజీపేట మం॥, భూమాయపల్లె గ్రామ పంచాయతీ, ముతులూరుపాడు, వార్డు నెం. 05, సర్వే నెం. 479/2 పైకి 145.2 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి గృహము డోర్ నెం. 5/136 యావదాస్తి. | 20-12-2024 & రూ. 5,43,082/- | 08-04-2026 |

తేది: 15.04.2026, ప్రదేశం: కడప
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సౌరశక్తితో విద్యుత్ ఆదా

## ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది
## స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**అనకాపల్లి, ఏప్రిల్14(నినాదం):**



సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎa`లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నారీశక్తికి మద్దతు ఇవ్వండి

## పార్టీ అధ్యక్షులకు సిఎం చంద్రబాబు లేఖ

**అమరావతి, ఏప్రిల్14(నినాదం):**

మహిళా రిజర్వేషన్ 'నారీ శక్తి వందన' చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు కోరుతూ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన' బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు పలకాలని లేఖలో కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు తదితర నాయకులకు ముఖ్యమంత్రి లేఖలు పంపారు. మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు. భరత మాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

## స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత నివాళి

**అనకాపల్లి, ఏప్రిల్14(నినాదం):**

నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై



రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీఇచ్చారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

## గత ఐదేళ్లు అరాచక పాలన సాగించిన ఘనలు
## ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు
## మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి

**అమరావతి, ఏప్రిల్14(నినాదం):**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారథి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# ఏపీ పోలీస్ శాఖ కీలక నిర్ణయం

## పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు
## జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి

**అమరావతి, ఏప్రిల్14(నినాదం):**

పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ?. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత

## ఐదురుగు మహిళల అరెస్ట్

**నంద్యాల, ఏప్రిల్14(నినాదం):**

శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ . శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ధ మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. పట్టుబడినవారు ఆత్మకూరు నుండి మద్యం తెచ్చుకొని శ్రీశైలంలో అమ్ముతున్నట్లు తెలిపారు. ఆత్మకూరు నుండి (4) ఆదిలక్ష్మి, అశ్విని, హేమలత, మంగమ్మ, సుశీలమ్మ దోర్నాల నుండి ఒక మహిళ ఉన్నారని తెలిపారు.

# రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## అంబేడ్కర్ జయంతి వేడుకల్లో
## ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
## గద్వాలలో ఘనంగా అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 14 (నినాదం)**








భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగంలో అణగారిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించడంతో విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఆయా వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించబడిందని నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135 వ జయంతినీ పురస్కరించుకొని మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గద్వాల అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని సులువుగా అర్థం చేసుకోవడానికి పీఠికను ఆధారంగా చేసుకుని భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పేరుతో తాను స్వయంగా 30 వేల పుస్తకాలను ముద్రింపజేసినట్లు చెప్పారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మేలుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను స్థాపించి, అన్ని వర్గాల విద్యార్థులు అక్కడ కలిసి చదువుకునేందుకు కృషి చేస్తుందన్నారు. జిల్లాలో తరచూ విజిలెన్స్, దిశ కమిటీ, ఎన్ ఫోర్స్ మెంట్ సమావేశాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పాటుపడతామన్నారు. డోర్నకల్ నుంచి సూర్యాపేట, నల్లగొండ, కల్వకుర్తి, నాగర్కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల రైల్వే స్థలంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. గద్వాలలో అంబేడ్కర్ కళాభవన్ నిర్మాణానికి, నూతన విగ్రహ ఏర్పాటుకు, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భారతరత్న అంబేడ్కర్ నిమ్న కులాల ప్రజల అభ్యున్నతికి ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఆయన తన జీవితాంతం అందరికీ స్వేచ్ఛ, సమానత్వాల కోసం కృషి చేశారన్నారు. రాజ్యాంగంతో భారతదేశం గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా రూపొందడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. శాసన, న్యాయ వ్యవస్థలతో పాటు సివిల్ సర్వీసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, ఇతరాత్ర చట్టాల గురించి రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ద్వారా ప్రస్తావించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని, ఎక్కడైనా అంటరానితనం ఉంటే తగు చర్యలు తీసుకుంటామన్నారు. భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు చదవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి సహజసిద్ధ కవచ కుండలాల వంటివని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.అనంతరం డిఎస్పి మొగిలయ్య అతిధులు, కార్యక్రమానికి వచ్చిన వారందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు గద్వాల ఐడిఓసి వద్ద నిర్వహించిన వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు.

# మాటల్లో కాదు..చేతల్లో చూపండి

## అధికారులను అవమానించొద్దు.. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పై
## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆగ్రహం

**కోరుట్ల, ఏప్రిల్ 14 (నినాదం):**





అంబేడ్కర్ జయంతికి ఆలస్యంగా వచ్చిన తహసీల్దార్ ను అక్కడే ఎండలో నిలబెట్టాలని, మున్సిపల్ ఆఫీస్ కొచ్చిన వారికి కమిషనర్ అవమానిస్తున్నారని అధికారుల అవమానించేలా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని, అంబేడ్కర్ ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కానీ ఇటీవల ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా ప్రభుత్వాన్ని ఒప్పించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తే ఇటీవల మల్లాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు వెళ్లగా స్థానిక మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దళిత మహిళ కావడంతో ఆమెకు కనీసం సమాచారం ఇవ్వక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారని ఇది నిజంగా భారత రాజ్యాంగానికి విరుద్ధం కాదా? మాటల్లో కాదు.. చేతల్లో చూపాలంటూ ఎమ్మెల్యే సంజయ్ కి జువ్వాడి కృష్ణారావు సూచించారు. అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మున్సిపల్ కమీషనర్, తహసిల్దార్ ల అవమానించడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే సంజయ్ పద్ధతి మార్చుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని జువ్వాడి కృష్ణారావు మందలించారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడదాం

## అంబేడ్కర్ జయంతి సభలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు... అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రముఖుల నివాళి

**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా ఐక్యంగా కృషి చేద్దామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం చర్లలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు అధికార, అనధికార ప్రముఖులు, అంబేడ్కర్ అభిమానులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివి తమకి అందివచ్చిన అవకాశాలు ఉపయోగించుకొని సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్నవారంతా ఐక్యమై నేటికి కూడా ఇంకా వెనుకబడి ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, అగ్రకుల పేదల అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. అంబేడ్కర్ స్ఫూర్తితో భద్రాచలం నియోజకవర్గంలో విద్యకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం విద్య ద్వారానే మనిషి విజ్ఞానవంతుడై ఆశించే అభివృద్ధిని సాధిస్తాడని అన్నారు. పూర్తి గిరిజన ప్రాంతమైన చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయిస్తానని సభాముఖంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న చర్ల తహశీల్దార్ శ్రీనివాసరావు, సీఐ రాజువర్మ, ఎంపిడివో ఈదయ్యలు మాట్లాడుతూ అంబేడ్కర్ కొందరివాడు అని





ముద్రవేయడం సరికాదని, ఆ విజ్ఞానవంతుడు, అపరమేధావి అందరివాడు అన్నారు. అంబేడ్కర్‌ని ఆయన తల్లిదండ్రులు భీమాబాయ్, రాంజీ సక్పాల్ వ్యయప్రయాసలు పడి చదివించి ప్రయోజకుడిని చేసినట్లే ప్రతితల్లిదండ్రి తమ పిల్లలకు క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన చదువు నేర్పించి సమాజ శ్రేయస్సు కోసం వారి భవిష్యత్తు తీర్చిద్దాలని సూచించారు సభలో అంబేడ్కరిజంపై ప్రధాన వక్తగా పాల్గొన్న సీపీఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, అంతరాలులేని సమసమాజ నిర్మాణమే అంబేడ్కర్ అంతిమ లక్ష్యం అన్నారు. అది కేవలం చదువు ద్వారానే సాధ్యం అన్నారు. ఆనాటి సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం వంటి కడు హీనమైన పరిస్థితులను అధిగమించి చదవు ద్వారా అత్యున్నత శిఖరాలు అధిరోహించి అతి పెద్దదైన భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావుల్లో ఒకరుగా నిలిచిన అంబేడ్కర్ మహనీయుడు అందరికీ ఆదర్శనీయుడు అన్నారు. సభలో చర్ల ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవ్, చర్ల ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, సెక్రటరీ తోకల సురేష్, అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటి సమన్వయకర్త కొంగూరు రమణారావు, అధ్యక్షులు తడికల లాలయ్య, కార్యదర్శి మచ్చా రామారావు, జయంతి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బందెల చంటి, గౌరవ అధ్యక్షులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నర్సింహారావు, రాజకీయ ప్రముఖులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీ కృష్ణ, కొటేరు శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి రామాంజనేయులు, పోలిన లంకరాజు, దొడ్డి తాతారావు, తాటి రామకృష్ణ, బందారు రామకృష్ణ, పామర్రు బాలాజీ, ముసలి సతీష్, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ముఖ్యులు మచ్చా భద్రం, మోతుకూరి ప్రభాకర్, మచ్చా రాజా, యడెల్ల గణపతి, కూరపాటి వీర్రాజు, కొప్పుల రాంబాబు, పొడుపుగంటి సమ్మక్క, కట్టా అమ్మాజి, కొంగూరు శ్యామ్, సాల్మన్, అలవాల కృష్ణ, కాళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభకు విచ్చేసిన వారికి కమిటీ వారు భోజనాలు ఏర్పాటు చేశారు

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే.. ప్రపంచశాంతి !

సంపాదకీయం

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా`ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా వి□డియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలు దువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా`ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము□Vద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ వి□డియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# ఆర్టీసీ చక్రం ఆగిపోవాలా?




### పాలకుల నిర్లక్ష్యానికి శ్రమజీవులే బలికావాలా?

(హామీల అమలులో మొండిచేయి.. బకాయిల చెల్లింపులో మీనమేషాలు.. వెరసి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. సమ్మె నోటీసు ఇచ్చి నెల రోజులు గడిచినా ఉలుకూ పలుకూ లేని ప్రభుత్వ యంత్రాంగం, 45 వేల మంది కార్మికులను మళ్లీ రోడ్డెక్కేలా చేస్తోంది. ఇది కేవలం వేతనాల కోసం జరుగుతున్న వేట కాదు, తమ ఉనికిని కాపాడుకోవడానికి కార్మికులు చేస్తున్న చావో రేవో తేల్చుకునే పోరాటం.)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో సబ్బండ వర్గాలను ఏకం చేసి, 'సకల జనుల సమ్మె'లో వెన్నెముకగా నిలిచిన ఆర్టీసీ కార్మికులకు స్వరాష్ట్రంలో నేడు సమ్మె నోటీసు పట్టుకుని చర్చల కోసం అర్థించాల్సిన పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తామన్న జేఏసీ (JAC) నిర్ణయం వెనుక దశాబ్దాల అణచివేత, నెరవేరని వాగ్దానాల గుట్ట ఉంది. మార్చి 13న నోటీసు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం కార్మికుల సహనాన్ని పరీక్షించడమే అవుతుంది.

### శ్రమజీవుల సొమ్ము.. యాజమాన్యాల పాలు!

ఆర్టీసీలో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే, కార్మికుల సొంత నిధులైన కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (CCS), ప్రావిడెంట్ ఫండ్ (PF) సొమ్మును యాజమాన్యం వారి అనుమతి లేకుండా ఇతర అవసరాలకు మళ్లించడం. దాదాపు 1,200 కోట్ల రూపాయల మేర పేరుకుపోయిన ఈ బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియక, పదవీ విరమణ చేసిన వారు తమ పిల్లల పెళ్లిళ్లకు, అనారోగ్య చికిత్సలకు డబ్బులు లేక అల్లాడిపోతున్నారు. 2015 నుంచి పూర్తిస్థాయిలో వేతన సవరణ (PRC) జరగకపోవడం, 11వ పీఆర్సీ అమలులో జాప్యం చేయడం వల్ల కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పోలిస్తే, ఒక డ్రైవర్ లేదా కండక్టర్ పొందుతున్న ప్రారంభ వేతనం రూ.19,000 అనేది వారి శ్రమకు ఏమాత్రం తూగదు. ప్రభుత్వం వెంటనే 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

### విలీనం..ఉద్యోగ భద్రతకు ఏకైక మార్గం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ వెనుక ఒక బలమైన భయం ఉంది. సంస్థ నష్టాల్లో ఉందనే సాకుతో క్రమంగా ప్రైవేటీకరణ వైపు అడుగులు పడుతున్నాయని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, అక్కడి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించినప్పుడు, తెలంగాణలో అది ఎందుకు అసాధ్యం? 2019 నాటి 55 రోజుల సుదీర్ఘ సమ్మె సందర్భంగా ఇచ్చిన విలీన హామీ ఏమైంది? ప్రైవేట్ ఆపరేటర్లకు దారులు వేస్తే, లాభాలు రాని గ్రామీణ రూట్లలో బస్సులు పూర్తిగా నిలిచిపోతాయి. అప్పుడు పేద ప్రజలు ప్రైవేట్ వాహనాల దోపిడీకి గురికాక తప్పదు. కాబట్టి, ఆర్టీసీ విలీనం అనేది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదు, అది సామాన్య ప్రయాణికుడి హక్కు కూడా.

### మరచిన 'కోవిడ్ వారియర్స్' త్యాగాలు

మహమ్మారి సమయంలో అందరూ ఇళ్లకు పరిమితమైన వేళ, ప్రాణాలను పణంగా పెట్టి వలస కూలీలను స్వస్థలాలకు చేర్చిన ఘనత ఈ కార్మికులదే. ఆనాడు వారిని 'ఫ్రంట్‌లైన్ వారియర్స్' అని ఆకాశానికెత్తిన పాలకులు, నేడు హక్కుల కోసం పోరాడుతుంటే ఎందుకు ముఖం చాటేస్తున్నారు? 300 మందికి పైగా సిబ్బందిని కోవిడ్‌కు బలి ఇచ్చిన ఈ వ్యవస్థ, నేడు వారి కుటుంబాలకు కనీస కారుణ్య నియామకాలు కూడా చేపట్టలేకపోతోంది. తెల్లవారుజామున 3 గంటలకే నిద్రలేచి ఫస్ట్ బస్సు తీసే డ్రైవర్, అర్ధరాత్రి వరకు విధులు నిర్వహించే కండక్టర్ల కష్టానికి గౌరవం ఎక్కడ?

### సంస్థను బలోపేతం చేసే 32 డిమాండ్లు

కార్మికులు పెట్టిన 32 డిమాండ్లు కేవలం జీతాలకు సంబంధించినవి కావు. అవి సంస్థను బలోపేతం చేసేలా ఉన్నాయి. కాలం చెల్లిన 3,000 బస్సుల స్థానంలో కొత్తవి కొనుగోలు చేయాలన్న డిమాండ్ ప్రయాణికుల భద్రతకు ముడిపడి ఉంది. మహిళా కండక్టర్లకు ప్రత్యేక విశ్రాంతి గదులు కల్పించడం, వారికి రాత్రి డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వడం వంటివి మానవీయ కోణంలో ఆలోచించాల్సిన అంశాలు. డ్యూటీలో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా మరియు ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించడం వారి సామాజిక భద్రతకు గ్యారెంటీ ఇస్తుంది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలనే కోరిక డ్రైవర్ల ఆరోగ్యానికే కాకుండా రోడ్డు భద్రతకు కూడా మేలు చేస్తుంది.

### ప్రజా రవాణా - ఒక సామాజిక బాధ్యత

ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజా రవాణా వ్యవస్థలు కేవలం లాభాల కోసం పని చేయవు. అది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. డీజిల్ ధరలు పెరిగినా, ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు అందకపోయినా కార్మికులు సంస్థను భుజాలపై మోశారు. గత ఐదేళ్లలో సంస్థపై పడిన రూ.6,000 కోట్ల భారాన్ని కార్మికుల శ్రమతోనే కొంతవరకైనా తట్టుకోగలిగారు. మరి ఇంతటి త్యాగనిరతి ఉన్న వ్యవస్థను ప్రైవేటీకరణ వైపు నెట్టడం ఎంతవరకు సమంజసం? ప్రైవేట్ వ్యక్తుల లాభాల కంటే ప్రజల సౌకర్యమే ముఖ్యం అని ప్రభుత్వం గుర్తించాలి.

### ప్రభుత్వానిదే బాధ్యత


సమ్మె జరిగితే రోజుకు సుమారు 30 లక్షల మంది ప్రయాణికులు ఇబ్బంది పడతారు. విద్యార్థులు తమ పరీక్షలకు, రోగులు ఆసుపత్రులకు వెళ్లలేక నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ భారీ నష్టానికి, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిపోవడానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. ఏప్రిల్ 13న హైదరాబాద్‌లోని అంజయ్య భవన్‌లో జరిగే కన్సిలియేషన్ చర్చల్లో ప్రభుత్వం మొండివైఖరి వీడాలి.

కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. 'ఆర్టీసీ బతకాలి – కార్మికుడు బతకాలి' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకూడదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆర్టీసీని సంక్షోభం నుంచి గట్టెక్కించాలి. అప్పుడే తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, వారి పోరాటం విజయం సాధించాలి.



**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# తెలంగాణ తొలి శతావధాని శిరశినగల్ కృష్ణమాచార్యులు



### ఏప్రిల్ 15...శిరశినగల్ కృష్ణమాచార్యులు వర్ధంతి

తెలంగాణ గర్వించదగిన కవి శిరశినగల్ కృష్ణమాచార్యులు. అభినవ కాళిదాసు, నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండిత రత్న, ఉభయవేదాంత విద్వాన్, ఉభయ వేదాంతాచార్య , కోరుట్ల కృష్ణమాచార్యులు తదితర బిరు దాంకితులు.

కృష్ణమాచార్యులు నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ గ్రామంలో 1905, ఆగస్టు 12 వ తేదీ క్రోధి నామ సంవత్సర, శ్రావణ శుక్ల విదియ నాడు రంగమ్మ, వేంకటా చార్య పుణ్య దంపతులకు జన్మించారు. బాల్యంలో పితా మహులైన సింగారాచార్యుల, తండ్రి గారైన వేంకటాచార్యుల వద్ద విద్యను అభ్యసించారు. తరువాత మాతామహులైన గోవిందాచార్యుల వద్ద 1914 నుండి 1921 వరకు ఏడు సంవత్సరాలు కావ్య, నాటక, అలంకార, సాహిత్య గ్రంథాలు, తిరుమంత్రార్థము, శ్రీ వచన భూషణ వ్యాఖ్యానము మొదలైన గ్రంథాలు అధ్యయనం చేశారు. ఆనంతరం వల్లంకొండలో కనకా పురం శ్రీనివాసాచార్యుల వద్ద తర్క ప్రకరణాలు, మోర్తాడులో కందో ఝుల వెంకన్న వద్ద సిద్ధాంత భాగము, పిఠాపురంలో గుదిమెళ్ళ రంగాచార్య వద్ద వేదాంతమును అభ్యసించారు.

ఆయన 1926 నుండి కోరుట్ల లోని ఉభయవేదాంత సంస్కృత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మపురి, కరీంనగర్ సంస్కృత పాఠశాలలలో విధులు నిర్వర్తించి, కోరుట్లలో ప్రధానోపాధ్యాయులుగా పదవీవిరమణ చేశారు. పలువురు విద్యార్థులకు సంస్కృత సాహిత్యం నేర్పించారు.

సంస్కృతాంధ్రాలలో 40కి పైగా గ్రంథాలను రచించారు. వీటిలో కావ్యాలు, శతకాలు, సుప్రభాతాలు, స్తుతిగీతాలు, హరికథలు మొదలైనవి ఉన్నాయి కళాశాల అభ్యుదయం, రామానుజ చరితం, చిత్ర ప్రబంధం రత్నమాల (ఖండ కావ్యం) మనస్సందేశ కావ్యము, సంపత్కుమార సంభవ కావ్యము, గాంధీ తాత నీతిశతకము, గీతాచార్య మతప్రభావ శతకము, వెదిర వేంకటేశ్వరస్వామి సుప్రభాతము, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి సుప్రభాతము, వేణుగోపాలస్వామి సుప్రభాతము, నంబులాద్రి నృసింహస్వామి సుప్రభాతము, పద్మావతీ పరిణయము (హరికథ) రుక్మిణీ కళ్యాణము (హరికథ) ముకుందమాల యామునా చార్యులవారి స్తోత్ర రత్నగీత ములు విశిష్టాద్వైత మత సంగ్రహము వేదార్థ సంగ్రహము (అను వాదం) గురువంశ కావ్యనిధి, స్వీయ కవితాను జీవనం ఆత్మకథ తదితర రచనలు చేశారు.

ఆయన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి తదితర పట్టణాలలో అష్టావ ధానాలు, శతావధానాలు చేశారు. తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి అవధానిగా కీర్తి గడించారు. నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండితరత్న, ఉభయ వేదాంత విద్వాన్, ఉభయ వేదాంతాచార్య మొదలైన బిరుదులు పొందారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు, ఢిల్లీలో జియ్యర్ స్వామి, మొదటి ప్రపంచ తెలుగు మహాసభలలో ముఖ్య మంత్రి జలగం వెంగళరావు ఘనంగా సత్కరిం చారు. శతావధాని కృష్ణమాచార్యుల రచనలపై పలువురు కాకతీయ, ఉస్మానియా యూని వర్సిటీల్లో పిహెచ్‌డిలు చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్... 9440595494**

## పౌర సమాజ ఏకీకరణకు దివ్య ఔషధాలు

# 'కళలు' మాత్రమే

**(15 ఏప్రిల్ "ప్రపంచ కళా దినోత్సవం" సందర్భంగా)**

కళ అనేది ఒక విశ్వ భాష. కళ ద్వారా సరిహద్దులు చెరపబడుతున్నాయి. ప్రపంచ ప్రజలు సంస్కృతుల ఫలితంగా ఏకతాటిపైకి వస్తున్నారు. మన భావోద్వేగాలు, ఆలోచనలు, ఉపాయాలు, జీవన విధానాలు, సంప్రదాయాలు వ్యక్తం చేయబడుతున్నాయి. సమాజ చైతన్య వేదికలుగా కళలు అపార ప్రయోజనాలను అందిస్తున్నాయి. కళలకు ఉన్న అపార అదృశ్య శక్తి ప్రజలను ఏకం చేయడానికి, సమాజంలో నెలకొన్న అనారోగ్యకర ఆచారాల చికిత్సకు, సమైక్యంగా సాగిపోవడానికి ఉపయోగపడుతున్నాయని ఇటీవల జరిగిన సంక్షోభాలు, కరోనా విపత్తులు, మానవ వేదనల సమయాలు రుజువు చేస్తున్నాయి. కళా విద్యతో అభిజ్ఞా నైపుణ్యాల్లో వృద్ధి, దృశ్య మాధ్యమ జ్ఞానం పెరగడం, ఆత్మ గౌరవంతో పాటు ఆత్మ విశ్వాసం ఊపందుకోవడం జరుగుతున్నది. మానసిక ఆందోళనలు, ఒత్తిడి లాంటి అనారోగ్యాలకు చికిత్సలు, సృజన/ఆవిష్కరణల ప్రవృత్తిని మేలుకొలపడం లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి.

ప్రపంచ కళా దినోత్సవం–2026 ఇతివృత్తం:

కళాకారుల సృజన ద్వారా పౌర సమాజం జాగృత పడడం, వైవిధ్యభరిత కళా ప్రదర్శనలు కొనసాగడం, మానవ సుస్థిరాభివృద్ధిలో కళలు భాగస్వామ్యం తీసుకోవడం గమనించిన యునెస్కో 2019లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 ఏప్రిల్‌న "ప్రపంచ కళా దినోత్సవం" లేదా "వరల్డ్ ఆర్ట్ డే" నిర్వహించడం జరుగుతోంది.

2026 ప్రపంచ కళా దినోత్సవ ఇతివృత్తంగా "భావ వ్యక్తీకరణ తోట : కళల ద్వారా సమాజాభివృద్ధి" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కళా సృజనతో ప్రపంచ మానవాళి ఒకే వేదికపైకి రావడం, విజ్ఞాన వితరణ జరగడం, ఉత్సుకత పెరగడం, విభేదాల పరిష్కారాల దిశగా చర్చలు కొనసాగడం జరుగుతున్నది. కళా ప్రదర్శనలను పోత్సహించడం, కళాకారులకు స్వేచ్ఛను ఇస్తూ అక్కున చేర్చుకోవడం కొనసాగాలి. కళా వేదికల వెలుగుల ద్వారా పౌర సమాజ అభివృద్ధి సుసాధ్యం అవుతున్నదని తెలుసుకోవాలి.





ఆర్కిటెక్చర్, సంగీతం, పేయింటింగ్, శిల్పాలు చెక్కడం, నాట్యం, సినిమా, నాటక వేదికలు, సాహిత్యం లాంటి కళలు మానవ నిత్య జీవితంగా ఓ ప్రధాన భాగం అయ్యాయి. ఇలాంటి శక్తివంతమైన కళారూపాలతో పౌరసమాజ చైతన్యం జరుగుతోంది. ప్రపంచ కళా దినోత్సవ వేదికగా కళా ప్రదర్శనలు, కార్యశాలలు, కళా బోధనలు, కళా శిక్షణలు, కళాకారులను ప్రోత్సహించడం, కళా ప్రదర్శనలకు సౌజన్య ప్రదాతలుగా నిలవడం, కళను సానబట్టడం జరగాలి. కళల మాధ్యమంగా పిల్లల్లో అవగాహన పెంచడం విధిగా జరగాలి. కళకు చలించని లేదా స్పందిచని మనిషి లేడని గమనించి మనకు ఇష్టమైన కళలో శిక్షణ పొందడం లేదా కళాకారులను తట్టి ప్రోత్సహించడం నిరంతరం కొనసాగాయని ప్రపంచ కళా దినోత్సవం స్పష్టం చేస్తున్నదని మరువరాదు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

ఆధ్యాత్మిక చింతన

## సకల దోషాలను తొలగించే

# ప్రదోష వ్రతం



ప్రదోషమంటే అది ఒక కాల విశేషము. దోషాలను హరించే ప్రశస్తమైన కాలాన్ని ప్రదోషకాలం అంటారు. ప్రదోషమంటే పాప నిర్మూలన అని అర్థము. ప్రతిరోజూ సూర్యాస్తమయ సమయములో చంద్రుడి కదలికల వలన ఏర్పడునది ప్రదోషము."ప్రదోషో రజనీ ముఖం" అంటారు. అంటే ప్రదోషకాలం రాత్రికి ప్రారంభం వంటిది. ఈ సమయం లో పరమశివుడు పార్వతీదేవితో కలిసి అర్ధనారీశ్వర రూపంగా దర్శనమిస్తాడు. చంద్రుడి గతి వలన, ఏర్పడే తిథుల సంధులలో సూర్యాస్తమయము అయితే, అప్పుడు ప్రదోషము అంటారు. త్రయోదశినాడు కలిగే ప్రదోషాన్ని 'మహా ప్రదోషం' అంటారు.

ప్రదోష సమయం రోజు వస్తున్న త్రయోదశి నాడు వచ్చే ప్రదోష సమయం చాలా పవిత్రమైనది. త్రయోదశి వ్రతం శివుడు ప్రధాన దేవునిగా ఆచరించే వ్రతం. త్రయోదశి నాడు చేస్తారు కనుక త్రయోదశి వ్రతం అని, శివపూజ, రాత్రి భోజనం చేయడం వల్ల ప్రదోష వ్రతం అని అంటారు. త్రయోదశి వ్రతం ఆచరించడం వల్ల మహాశివుడు ప్రసన్నం అవుతాడు. సకల సుఖాలు, సర్వ సంపదల కోసం ఈ వ్రతం చేస్తారు. ప్రదోషం అంటే దోషాలను తొలగించేది అని అర్థం. ప్రతి రోజూ సూర్యాస్తమయ కాలంలో దాదాపు ఆరు ఘడియల అంటే రెండు గంటల 24 నిమిషాల సమయాన్ని ప్రదోష కాలంగా పరిగణిస్తారు. ప్రదోష కాలములో త్రయోదశి తిథి ఉంటే దానిని మహా ప్రదోషం అంటారు. మహా ప్రదోషం రోజున శివ భక్తులు ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారుస్కంద పురాణంలో ప్రదోష మహత్య కథ కూడా వివరింపబడింది.

రెండు త్రయోదశి తిథులలో (శుక్ల పక్షము/ కృష్ణ పక్షము) ప్రదోష వ్రతాన్ని ఆచరిస్తారు. కొన్ని ప్రాంతాలలో మాత్రం కేవలం కృష్ణ పక్ష ప్రదోషం రోజును మాత్రమే పాటిస్తారు. అన్ని పూజలు, వ్రతాల వలె త్రయోదశి వ్రతాన్ని ఉదయం వేళ కాకుండా, సూర్యాస్తమయం నుండి రాత్రి రెండు ఘడియల లోపు ఈ పూజ చేస్తారు. ఏ నెలలో అయినా త్రయోదశి నాడు ఈ వ్రతం చేసుకోవచ్చు. అయితే ఇది సుదీర్ఘ కాలంపాటు చేయాల్సిన వ్రతం. ప్రతినెలలో వచ్చే రెండు త్రయోదశుల్లోనూ త్రయోదశి వ్రతం చేయాలి. అలా 11 సంవత్సరాల పాటు ఆచరించాలి. ఏదయినా ఆటంకం వచ్చి మధ్యలో చేయలేకపోతే ఉద్యాపన చేసి ప్రతిమను విసర్జించవచ్చు.

ప్రదోషకాలంలో పరమేశ్వరుడు ఏకకాలంలో రెండు రూపాల్ని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి రెండవ భాగమున పరమేశ్వర రూపంగా "అర్ధనారీశ్వరుడుగా" దర్శనమిచ్చే కాలం.

ప్రదోష సమయంలో శివుడు అర్ధనారీశ్వర రూపంలో ఆనంద తాండవ నృత్యం చేస్తాడని నృత్యరత్నావళి లో చెప్పబడింది. ప్రదోష సమయంలో సమస్త దేవతలందరూ శివుడిని అర్చిస్తారని భావిస్తారు. ప్రదోష సమయంలో చేసే శివారాధన ఉత్తమమని చెప్పబడుతుంది. ఈ సమయంలో శివారాధన చేయటాన్ని సమస్త దేవతలను పూజించటంతో సమానంగా భావిస్తారు. మహాశివుడు అభిషేక ప్రియుడు కనుక మంత్రోక్తంగా పంచామృతాలతో ఆయనను అభిషేకించాలి. వీలు పడని వారు ఆలయానికి వెళ్ళి ప్రదోష సమయం లో అభిషేకం చేయించవచ్చు.

ప్రదోషకాలం లో శివప్రదోష స్తోత్రాన్ని పఠించడం వలన విశేష ఫలితాలు పొందవచ్చు.

ప్రదోష సమయంలో శివాలయాలలో జరిగే అభిషేకాలను దర్శించే వారికి సకల సంపదలు సిద్ధిస్తాయని భావిస్తారు. ఈ సమయంలో శివుడితో పాటు నందీశ్వరుడిని కూడా ఆరాధిస్తారు. నందీశ్వరుడు నాలుగు వేదాలు, 64 కళలను అభ్యసించిన నిష్ణాతుడైనప్పటికీ, వినయంతో వుండి, శివునికి ఏర్పడిన అనుమానాలను కూడా నివృత్తి చేస్తాడని విశ్వసిస్తారు. అందువల్ల నందీశ్వరుడిని ఆరాధించడం వలన బుద్ధి కుశలత, మానసిక ఉల్లాసం లభిస్తాయి.

త్రయోదశి తిథి ఆదివారం రోజు వస్తే దానిని రవి ప్రదోషం అని, సోమవారం రోజు వస్తే దానిని సోమ ప్రదోషమనీ, మంగళవారం రోజు వస్తే దానిని భౌమ ప్రదోషమని, బుధవారం రోజు వస్తే దానిని బుధ ప్రదోషమని, గురువారం రోజు వస్తే దానిని గురు ప్రదోషమని, శుక్రవారం రోజు వస్తే దానిని శుక్ర ప్రదోషమని, శనివారం రోజు వస్తే దానిని శని త్రయోదశి అనీ, శని ప్రదోషమని పిలుస్తారు.

దేవ దానవులు క్షీర సాగరాన్ని మధించినప్పుడు వెలువడిన హాలాహలం నుండి శివుడు ప్రపంచాన్ని రక్షించిన రోజుగా శనిప్రదోషం రోజును చెబుతారు. శని కర్మకారకుడు, శివుడు సంహార కారకుడు కావున శని ప్రదోష సమయాన శివారాధన చేయడం ఉత్తమంగా పరిగణిస్తారు. సోమవారం శివుడికి ప్రీతికరమైనది. కాబట్టి ఆ రోజున వచ్చే సోమ ప్రదోషము ప్రశస్తమైనదిగా భావిస్తారు. ఈ రోజున ప్రదోష వ్రతము ఆచరించటం వలన మనసులోని మలినాలన్నీ తొలగిపోతాయి .

త్రయోదశీ ప్రదోషము గురువారం వస్తే ఆ రోజును గురు త్రయోదశిగా భావిస్తారు. గురు ప్రదోష పూజ వలన విద్యాబుద్ధులు, సంపదలు కలుగుతాయని చెబుతారు. జాతకములో ఉండే గురు దోషములకు రుద్రారాధన విరుగుడుగా భావిస్తారు.

ప్రదోషం రోజు ఉదయమే స్నానం చేసి తెల్లని వస్త్రాలను ధరించి, శరీరంపై విభూతిని, రుద్రాక్షమాలను కూడా ధరించటం మంచిది. ఆ రోజులో వీలైనప్పుడల్లా పంచాక్షరి మంత్రాన్ని (ఓ నమ:శివాయ) జపం చేయాలి. ప్రదోషం రోజున నిశ్శబ్దంగా ఆరాధించటాన్ని శివుడు ఇష్టపడతాడని చెబుతారు. కఠిన ఉపవాసం చేయలేనివారు పండ్లు, పాలు లాంటివి తీసుకోవచ్చు. ఉడికించిన పదార్థాలను తీసుకోకూడదు.

సాయంకాలం ప్రదోష సమయంలో స్నానమాచరించి శివ షోడశోపచార పూజ జరపాలి. ప్రదోషం రోజు ఆ పరమ శివుడికి నేతి దీపారాధన, ఆవుపాలతో అభిషేకం అభిషేకం చేయటం, బిల్వ పత్రాలు మరియు శంఖుపూలతో అర్చించటం శ్రేయస్కరం. మహా మృత్యుంజయ మంత్రాన్ని ...ఓం త్రయంబకం యజామహే, సుగంధిం పుష్టి వర్ధనం, ఊర్వారుకమివ బంధనాత్, మృత్యోర్ముక్షీయ మామృతాత్....మహా మృత్యుంజయ మంత్రము పఠించాలి.... 108 సార్లు జపించి ప్రదోష కథను వినటంగానీ చదవటం గానీ చేయాలి. ఇంటిలో పూజ ముగించిన అనంతరం శివాలయాన్ని దర్శించాలి. వీలైనవారు ప్రదోష స్తోత్రం, శివ స్తోత్రములను కూడా పఠించాలి.



# అంజీరా పండ్లతో ఆరోగ్యం

మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పండ్లు ఎంతగా దోహదం చేస్తాయో అందరికీ తెలుసు. ఆరోగ్యంగా ఉండాలంటే ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్‌లో తినాలి. వాటిలో కొన్ని తప్పనిసరిగా తినాల్సిన పండ్లు కూడా ఉంటాయి. అలాంటి వాటిలో అంజీర పండ్లు ఒకటి. అంజీరా పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లు చేసే మేలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ప్రయోజనాలు**

డయాబెటిస్ ఉన్నవారు అంజీరా పండ్లను రోజూ తింటే షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. గుండె సంబంధిత వ్యాధులకు, నెలసరి సమస్యలకు, కిడ్నీ సమస్యలు ఉన్నవాళ్లకు కూడా అంజీరా పండ్లు మేలు చేస్తాయి.
అంజీరా పండ్లలో విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్‌లు, కార్బోహైడ్రేడ్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లను రోజూ తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి అందుతుంది. ఉత్సాహంగా ఉంటుంది.
మనం బరువు తగ్గడానికి, మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి కూడా అంజీర పండ్లు ఎంతో దోహదం చేస్తాయి.
అంజీరా పండ్లను నీళ్లలో నానబెట్టుకుని తింటే మంచిది. ఉదయం నిద్ర లేచిన వెంటనే రాత్రి నానబెట్టుకున్న అంజీర పండ్లను తినడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.

అంతేగాక అంజీర పండ్లతో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. అంజీరా పండ్లు మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తాయి.
మూలశంఖ వంటి వ్యాధులను నయం చేస్తాయి.
అంజీరా పండ్లు తినడం వల్ల బరువు అదుపులోకి వస్తుంది. అధిక రక్తపోటు తగ్గుతుంది.
మధుమేహ వ్యాధిగ్రస్తులు సైతం అంజీరా పండ్లను తినవచ్చు.
సంతానలేమి సమస్యను తగ్గించడంలో కూడా అంజీరా పండ్లు దోహదం చేస్తాయి.
అంజీర పండ్లు తినడంవల్ల పురుషులలో వీర్యం వృద్ధి జరుగుతుంది. స్త్రీలలో అండోత్పత్తి సమస్యలు తగ్గుతాయి. అంజీరా పండ్లు రక్తహీనతను కూడా తగ్గస్తాయి.



# పిల్లలు మాట వినడం లేదా?

## పేరెంటింగ్ టిప్స్ సూచిస్తున్న నిపుణులు

**'వేలెడంత లేదు, చెప్పిన మాట అస్సలు వినదు', 'తన వయసెంత, అప్పుడే అంత కోపం' అంటూ పిల్లల ప్రవర్తన గురించి ఫిర్యాదులు చెప్పే పేరెంట్స్ చూసే ఉంటాం. దీనికి కారణం ఏదైనా పిల్లలను బాధ్యుల్ని చేయడానికి ముందు మీరూ కొన్ని విషయాలను అర్థం చేసుకోవాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!**





పాటించాలి : ఏ విషయాన్నైనా పదేపదే చెబితే పిల్లలకు నచ్చకపోవచ్చు. వారికి ఏదైనా చెబుతుంటే, దాన్ని ముందు పెద్దవాళ్లు పాటించినప్పుడే వారూ అనుసరిస్తారు. పేరెంట్స్‌ను స్ఫూర్తిగా తీసుకుంటారు.
ఆదర్శంగా ఉండండి : పిల్లలు ఏ విషయమైనా పేరెంట్స్‌ను చూసి నేర్చుకుంటారు. మీరు ఇతరుల మాట విన్నప్పుడే, వారు కూడా మీ మాట వింటారు. అలాగే, వారు మీ మాట విన్నప్పుడు లేదా ఏదైనా మంచి పని చేసినప్పుడు తప్పకుండా మెచ్చుకోండి. ఇది వారు మళ్లీ అలాగే ప్రవర్తించేలా ప్రోత్సహిస్తుంది.
మీరూ చేయండి : ముందు చిన్నారులను కోపం తెప్పించే సందర్భాలు, పరిస్థితులను అర్థం తెలుసుకోండి. ఎలాగంటే, బొమ్మల్లో, పుస్తకాల్లో సర్దిపెట్టుకోమంటే, చేయకపోవచ్చు. అలాగని వాళ్లను తిట్టో, కొట్టో దారికి తెచ్చుకోవడానికి ప్రయత్నించొద్దంటున్నారు నిపుణులు. అలా చేస్తే వారు మరింత మొండిగా మారతారట.
చిన్నారుల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకపోయినా కొన్ని పనులు క్రమశిక్షణను అలవరుస్తాయి. పిల్లలు ఏవైనా సర్దుతుంటే మీరూ సాయం చేస్తానని చెప్పండి. ఒకవేళ వాటిని సరైన స్థానంలో పెట్టకపోతే తనే ఆర్గనైజ్ చేసుకోవాల్సి వస్తుందని ముందే హింట్ ఇస్తే, వారు క్రమంగా మారతారట.
తాయిలాలు ఇవ్వొద్దు : బ్రేక్‌ఫాస్ట్, లాంచ్ చేయడానికి పిల్లలు కొన్నిసార్లు మొండిగా ప్రవర్తిస్తుంటారు. వాళ్లకి ఇష్టం లేనిది చేస్తే, కోపంతో అరిచేస్తుంటారు. భోజనం చేయకుండా మారాం చేస్తారు. ఇదే అలవాటుగా మారితే, భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవంటున్నారు నిపుణులు. దీన్ని ముందే గుర్తించి నివారించాలని చెబుతున్నారు. అలా కాకుండా భోజనం చేస్తే టీవీ పెడతాను, చాక్లెట్ ఇస్తాను లాంటి అనవసరమైన హామీలు ఇవ్వకండి. బదులుగా మీరు వండే పదార్థాల్ని మెచ్చేలా మరో రకంగా ఎలా చేయొచ్చో ఆలోచించండి. లేదంటే, పోషకాల లోపం వాళ్లలో అసహనాన్ని మరింత పెంచొచ్చట.
మీరే నేర్పాలి : చిన్నారులు కొన్నిసార్లు ఇతరులతో పోల్చుకుంటారు. మరికొన్ని సార్లు నచ్చింది కావాలని మారాం చేస్తుంటారు. లేదంటే, ఇంకేదైనా విషయానికి కోపం తెచ్చుకుంటారు. గట్టిగా అరవడం, ఏడవడం, మొండిగా ప్రవర్తించడం వంటివన్నీ చేస్తారు. ఇలాంటి ఇబ్బందికరమైన పరిస్థితుల్లోనూ మీరు సంయమనంతో వ్యవహరించాలని నిపుణులు చెబుతున్నారు. వాళ్లతో ప్రశాంతంగా మాట్లాడండి. ఈ క్రమంలో వాళ్ల కోపాన్నీ బాధనీ అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. అవసరమైతే మీరే రాజీకి రావాలి. ఆ తర్వాత చిన్నారులు దిగొచ్చేలా చేయండి. ఇలా భావోద్వేగాలను నియంత్రించుకోవడం నేర్పితేనే భవిష్యత్తులో సంతోషంగా ఉండగలరు.
వాదనలొద్దు : మన పిల్లలే కదా, కోప్పడొచ్చని పేరెంట్స్ భావించకూడదు. వారితో మాట్లాడేటప్పుడు గొంతును వీలైనంత తక్కువ స్థాయిలో ఉంచి మృదువుగా మాట్లాడాలంటున్నారు నిపుణులు.

# ఎండల్లో చర్మం నల్లగా మారిపోతుందా?

## ఇలా చేస్తే మెరిసే కాంతి మీ సొంతం!

ఎండాకాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికి బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటారు చాలామంది. అయితే, సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాయడతాయంటున్నారు. ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానే సహకరిస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా, దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు శరీరంపై పడకుండా అడ్డుకుంటుందని పేర్కొంటున్నారు. అలాగే, చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది.
స్ట్రాబెర్రీ : ఇందులో అధికంగా లభించే విటమిన్ సి కూడా యూవీ కిరణాలను అడ్డుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, బ్లూబెర్రీ, రాస్బెర్రీ వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయంటున్నారు.
జామపండు : ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామపండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర శరీర సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు.
వీటితో పాటు యాపిల్, కివీ, పుచ్చకాయ వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు.






## జుకర్‌బర్గ్‌కు పోటీగా

# మెటాకు మరో సీఈఓ

మెటాకు మరో సీఈఓ రానున్నారు. జుకర్‌బర్గ్‌కు పోటీగా ఈ టెక్ సంస్థను నడపనున్నారు. ఇంత సడన్‌గా మెటా ఈ మార్పునకు ఎందుకు సిద్ధమవుతోందని అనిపిస్తోంది కదా. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. మెటాకు మార్క్ జుకర్‌బర్గ్ సీఈఓగా ఉన్నారు. శరవేగంగా అన్ని రంగాలకు విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విస్తృత వినియోగంపై ఆయన ఆధ్వర్యంలోని సంస్థ ప్రధానంగా దృష్టిసారించింది. సెలబ్రిటీ ఇన్‌స్పైర్డ్ చాట్‌బాట్లపై ప్రయోగాలు చేసింది. అయితే ఇప్పుడు రియల్ టైమ్ కమ్యూనికేషన్ కోసం ఫొటోరియలిస్టిక్, 3డీ ఏఐ క్యారక్టర్స్ అభివృద్ధి చేసే పనిలో పడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులోభాగంగా జుకర్‌బర్గ్ హావభావాలు, గొంతు, ఆయన ఇచ్చే ప్రకటనలను అనుకరించేలా ఏఐ జుకర్‌బర్గ్‌ను రూపొందించే పనిలో పడిందట. దాంతో పని ప్రదేశంలో ఆయన లేకపోయినా ఉద్యోగులకు ఆ లోటు తెలియకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది. తన ఏఐ వర్షన్‌కు శిక్షణ, టెస్టింగ్ అంతా జుకర్‌బర్గే ఇస్తున్నారట. అందుకోసం వారానికి 5 నుంచి 10 గంటలు కేటాయిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిగాక ఆయన 'సీఈఓ ఏజెంట్' ప్రాజెక్ట్ పైనా పని చేస్తున్నారు. సమాచారాన్ని వేగంగా సేకరించి, తనకు సపోర్ట్‌గా ఉండేందుకు ఈ ప్రాజెక్టను తీర్చిదిద్దుతున్నారు.




**రక్షణ చర్యలు లేకపోతే ఏఐతో కొత్త సమస్యలు**

మెటా ఏఐ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి పోటీ సంస్థలను దాటుకొని, పర్సనల్ సూపర్‌ఇంటెలిజెన్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అలాగే ఓపెన్ సోర్స్ ఏజెంటిక్ సాఫ్ట్‌వేర్, కస్టమ్ బిల్ట్ ఆటోమేషన్ ఏజెంట్స్ వంటి ఏఐ టూల్స్‌ను వాడేలా ఉద్యోగులను మెటా ప్రోత్సహిస్తోంది. ప్రొడక్ట్ మేనేజర్ల ఏఐ నైపుణ్యాలను పరీక్షిస్తోంది. దాంతో ఉద్యోగ కోతలు ఉండొచ్చనే భయం వారిలో నెలకొంది. శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి కోసమే తాము టెస్టింగ్ చేస్తున్నామని, తొలగింపుల కోసం కాదని సంస్థ చెప్తోంది. కానీ.. ఇటీవల రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా ఉద్వాసన పలికినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# గూగుల్ జెమినై కొత్త ఫీచర్

## పరీక్ష తర్వాత తక్షణ ఫీడ్‌బ్యాక్, వ్యక్తిగత స్టడీ ప్లాన్ సౌకర్యం ప్రస్తుతం ఇంగ్లీష్‌లో అందుబాటులో ఉన్న ఈ ఫీచర్




టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలోని వైద్య విద్య అభ్యర్థులకు అండగా నిలుస్తూ కీలకమైన ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. తన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్లాట్‌ఫామ్ అయిన జెమినైలో నీట్ యూజీ కోసం పూర్తిస్థాయి ప్రాక్టీస్ టెస్టులను ప్రవేశపెట్టింది. వాస్తవ పరీక్ష వాతావరణాన్ని తలపించేలా ఈ మాక్ టెస్టులను రూపొందించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన శిక్షణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని కంపెనీ పేర్కొంది.
గూగుల్ జెమినైలో ఈ ఫీచర్‌ను ఉపయోగించడం చాలా సులభం. 'Take a NEET mock test' అని ప్రాంప్ట్ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఈ ప్రాక్టీస్ టెస్టులను ప్రారంభించవచ్చు. వివిధ విద్యా వేదికల నుంచి సేకరించిన, నిపుణులతో ధృవీకరించబడిన నాణ్యమైన కంటెంట్‌తో ఈ టెస్టులను రూపొందించారు. ప్రస్తుతం ఈ సదుపాయం ఇంగ్లీష్ భాషలో అందుబాటులో ఉంది. గూగుల్ అకౌంట్ ఉన్న వినియోగదారులతో పాటు వర్క్‌స్పేస్ సబ్‌స్క్రైబర్లు కూడా ఈ టెస్టులను యాక్సెస్ చేసుకోవచ్చు. ఈ ప్రాక్టీస్ టెస్టుల ప్రత్యేకత ఏమిటంటే, పరీక్ష పూర్తయిన వెంటనే తక్షణ ఫీడ్‌బ్యాక్ లభిస్తుంది. విద్యార్థుల బలాలు, బలహీనతలను ఇది స్పష్టంగా విశ్లేషిస్తుంది. అంతేగాక సమాధానాలను మరింత వివరంగా చెప్పమని ఏఐ అసిస్టెంట్‌ను అడగవచ్చు.

### నీట్ అభ్యర్థుల కోసం ప్రాక్టీస్ టెస్టులు

విద్యార్థుల పనితీరు ఆధారంగా పర్సనలైజ్డ్ స్టడీ ప్లాన్‌లను కూడా జెమినై రూపొందిస్తుంది. తద్వారా విద్యార్థులు తమ నాలెడ్జ్ గ్యాప్స్‌ను గుర్తించి, ఫలితాలను మెరుగుపరుచుకునేందుకు ఇది ఎంతగానో సహాయపడుతుంది.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం గూగుల్ తన ఏఐ టూల్స్‌ను విస్తరించడంలో భాగంగానే ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష అయిన జేఈఈ మెయిన్ వంటి వాటి కోసం పూర్తిస్థాయి ప్రాక్టీస్ టెస్టులను అందిస్తోంది. దీంతో పాటు స్టడీ గైడ్స్, క్విజ్‌లు, ఇతర లెర్నింగ్ మెటీరియల్‌ను సృష్టించేందుకు కూడా ఏఐ ఫీచర్లను అందిస్తోంది.
విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అసైన్‌మెంట్లు రూపొందించడానికి, విద్యార్థుల పనితీరును సమీక్షించడానికి, వ్యక్తిగత ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి కూడా గూగుల్ ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. బాధ్యతాయుతమైన ఏఐ వినియోగానికి కట్టుబడి ఉన్నామని, డిజిటల్ లెర్నింగ్ రంగంలో పారదర్శకతను పెంచేందుకు కృషి చేస్తున్నామని గూగుల్ స్పష్టం చేసింది.

# 17న సిటియస్ ట్రాన్స్‌నెట్ ఐపీఓ

సిటియస్ ట్రాన్స్‌నెట్ ఐపీఓ ఈ నెల 17న..
న్యూఢిల్లీ: సిటియస్ ట్రాన్స్‌నెట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ రూ.1,105 కోట్ల ఐపీఓను ప్రకటించింది. ఒక్కో యూనిట్ ధరను రూ.99 నుంచి రూ.100గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ఏప్రిల్ 17న ప్రారంభమై, ఏప్రిల్ 21న ముగుస్తుంది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను రహదారి ప్రాజెక్టుల కొనుగోలుకు ఉపయోగిస్తారు. ఈ ట్రస్ట్ కు తొమ్మిది రాష్ట్రాల్లో 3,406 లేన్ కిలోమీటర్ల రహదారి ఆస్తులు ఉన్నాయి. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ లలో ఈ యూనిట్లు లిస్ట్ కానున్నాయి.



# సిమెంట్ కంపెనీల అమ్మకాలు అదుర్స్

## నాలుగో క్వార్టర్ లో భారీ ఆదాయం

డిమాండ్ తొమ్మిది శాతం పెరిగే చాన్స్
ఇంధన ధరలతో మాత్రం ఇబ్బందే..
న్యూఢిల్లీ: 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో క్వార్టర్ లో సిమెంట్ కంపెనీలు మెరుగైన అమ్మకాలను సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎనలిస్టులు చెబుతున్నారు. ప్రభుత్వం రోడ్డు, వంతెనల వంటి మౌలిక సదుపాయాలకు నిధులను పెంచడం వల్ల సిమెంట్ డిమాండ్ 9 శాతం మేర పెరిగే అవకాశం ఉంది. అమ్మకాలు పెరిగినప్పటికీ కంపెనీల లాభాలపై ఇంధన ధరల భారం పడనుంది. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల వల్ల పెట్రోల్ ధరలతో పాటు ప్యాకేజింగ్ ఖర్చులు కూడా పెరిగాయి.
మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనా ప్రకారం కంపెనీల ఆదాయం 10 శాతం పెరగవచ్చు. ఎబిటా 4 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం ఉంది. నికర లాభం ఒక శాతం మేర తగ్గే అవకాశం ఉంది. సిమెంట్ విక్రయాలు 126 మిలియన్ టన్నులకు చేరవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో సిమెంట్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల ధరలు పెరగడం వల్ల ఈ కంపెనీల ఎబిటా మార్జిన్లు 1.2 శాతం మేర తగ్గే అవకాశం ఉంది.
పెరిగిన ఖర్చులు.. ధరలకు రెక్కలు
దిగుమతి చేసుకునే బొగ్గు ధరలు 15 నుంచి 20 శాతం వరకు పెరిగాయి. ప్యాకేజింగ్ కోసం వాడే సంచులకు అయ్యే ఖర్చు 35 నుంచి 45 శాతం మేర భారమైంది. కంపెనీల వద్ద 45 రోజులకు సరిపడా నిల్వలు ఉండటం వల్ల నాలుగో క్వార్టర్ లో ప్రభావం తక్కువగా ఉండవచ్చు. అయితే 2027 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. కరెంటు, ఇంధన ఖర్చులు మొత్తం ఉత్పత్తి వ్యయంలో 30 శాతానికి పైగా ఉండటం గమనార్హం.
ఈసారి అల్ట్రాటెక్ సిమెంట్, శ్రీ సిమెంట్, జేకే సిమెంట్స్ రెండంకెల వృద్ధిని నమోదు చేయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అంబుజా సిమెంట్స్ 9 శాతం వృద్ధి సాధించవచ్చు. దాల్మియా భారత్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ లు 5 నుంచి 6 శాతం వృద్ధి నమోదు చేయవచ్చు. బిర్లా కార్పొరేషన్ వృద్ధి 2 నుంచి 4 శాతానికే పరిమితం కావచ్చు. ఖర్చుల భారాన్ని తగ్గించుకోవడానికి కంపెనీలు ఈ నెల నుంచే బస్తాకు రూ.15 నుంచి రూ.30 వరకు ధర పెంచడం మొదలుపెట్టాయి.



# భారత ఆటోమొబైల్ రంగంలో అమ్మకాల జోరు



## కార్లు, బైకులపై భారతీయుల మోజు..

## మార్చి నెలలో బలమైన వృద్ధి

భారత ఆటోమొబైల్ రంగం మార్చి నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల (కార్లు) విక్రయాలు గతేడాదితో పోలిస్తే 16 శాతం పెరిగాయి. ఈ మేరకు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) మంగళవారం గణాంకాలను విడుదల చేసింది.

సియామ్ నివేదిక ప్రకారం, గత ఏడాది మార్చిలో 3,81,358 యూనిట్లుగా ఉన్న ప్యాసింజర్ వాహనాల విక్రయాలు, ఈ ఏడాది మార్చిలో 4,42,460 యూనిట్లకు చేరాయి. మార్కెట్లో పెరిగిన డిమాండ్, డీలర్‌షిప్‌ల వద్ద ఇన్వెంటరీ పెరగడం ఇందుకు ప్రధాన కారణమని సియామ్ పేర్కొంది. ఇదే సమయంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు కూడా 19.3 శాతం పెరిగి 19,76,128 యూనిట్లకు, త్రీవీలర్ల విక్రయాలు 21.4 శాతం పెరిగి 76,273 యూనిట్లకు చేరాయి.
ఈ వృద్ధి ధోరణి ఫిబ్రవరి నుంచి కొనసాగుతోంది. ఫిబ్రవరిలో కూడా వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 10.6 శాతం పెరిగాయి. పండుగల సీజన్, జీఎస్టీ రేట్ల తగ్గింపు, కొత్త మోడళ్ల రాక వంటి కారణాలతో 2026 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల వృద్ధి 7 నుంచి 9 శాతం మధ్య ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.
అయితే, 2027 ఆర్థిక సంవత్సరంలో మాత్రం అధిక బేస్ ఎఫెక్ట్, మారుతున్న ఆర్థిక పరిస్థితుల కారణంగా వృద్ధి రేటు 4 నుంచి 6 శాతానికి పరిమితం కావొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం మొత్తం ప్యాసింజర్ వాహన విక్రయాల్లో యుటిలిటీ వాహనాల (యూవీ) వాటా 67 శాతానికి చేరడం గమనార్హం. దీంతోపాటు సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వాహనాలకు కూడా ఆదరణ పెరుగుతోందని నివేదిక స్పష్టం చేసింది.

# ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తాం

## అరైవ్ అలైవ్ కార్యక్రమం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్, ఏప్రిల్ 14(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం మంగళవారం రెండో రోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం, రవాణా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని యెన్నెపల్లి చౌరస్తాలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని అధికారులతో కలిసి ప్రజలందరూ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భం గా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు మద్యం సేవించి వాహనం నడపడం ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూనే, మానసిక దృఢత్వంతో బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. మారుమూల ప్రాంతాల వరకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలి. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అందరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత జిల్లా సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు క్రమశిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, గ్రామ స్థాయిలో కూడా రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ..

రోడ్డు భద్రతపై సామాజిక చైతన్యం తీసుకురావడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. జిల్లాలోని గత ప్రమాద గణాంకాలను పరిశీలించి, అత్యధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించామని, అక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌరుల ప్రాణాల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుదీర్ఘ బాబు, పల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితరత్న అవార్డుల ప్రదానం



**దుబ్బాక, లచ్చపేట, ఏప్రిల్ 14: (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన కుంభాల రవి, ఆసముత్యం, ఆస అర్జున్‌లకు "దళిత రత్న" అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రముఖ జర్నలిస్టు నాయకులు ఆస శ్రీరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్‌పర్సన్ ఆస సులోచన స్వామి, కౌన్సిలర్లు నంద్యాల శ్రీకాంత్, బడుగు రాజు, బండి శ్రీలేఖ, దేవుని రాజు మాజీ జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, చికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, బండ నర్సింలు, జర్నలిస్ట్ ఆస యాదగిరి, పడాల నరేష్, ఎండి రఫీ, భాగ్యలక్ష్మి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆస రవి, ఆస స్వామి, ఆస శరభయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వం న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం పోరాటం నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని అవార్డు గ్రహీతలు తెలిపారు. మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులకు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**అల్వాల్, ఏప్రిల్ 14 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ గారేనని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే అనేక మంది ఉన్నత పదవులను అలంకరిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలనిపిలుపునిచ్చారు. సమానత్వం కోసం పోరాడిన మహానేతకు శత నమనాల దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి తెలిపారు. అలాగే, దళిత రత్న అవార్డులు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, దళిత విద్యార్థులకు మంచి విద్యా అవకాశాలు, ఉపకార వేతనాలు, కులాంతర వివాహాలకు రూ. 2.50 లక్షల ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అనంతరం అన్ని చోట్లలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన ప్రాంతాలు: వెంకటాపురం డివిజన్ ఇంద్రనగర్ లేబర్ అడ్డా. అల్వాల్ కొత్తబస్తీ వెంకట్రావుపేట్. ఓల్డ్ ఆల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో. అంబేద్కర్ నగర్, మచ్చ బొల్లారంఈ కార్యక్రమలలో చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, సురేష్, ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, కరంచంద్, శ్రీనివాస్, రమేష్, ధర్మేంద్ర యాదవ్,,వంశీ ముదిరాజ్, శోభా, ఉష శ్రీ మరియు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరికి సన్మానం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం):** బిజెపి రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్‌గా నియమించబడి కొత్త బాధ్యతలు చేపట్టిన రావుల శేషగిరిని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రభారి నందనం దివాకర్, ఓబీసీ మోర్చా శ్రీనివాస్ గౌడ్ లు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్..





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పటాన్చెరు, ఏప్రిల్ 14(నినాదం):** దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.
నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 14 (నినాదం):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ ఛైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడొద్దు

- అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయం చేయండి
- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలని పేర్కొన్నారు. సమాచారం అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దడంలో..

# ఆంబేద్కర్ కృషి మరువలేనిది

### మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్



**జవహర్ నగర్, ఏప్రిల్ 14(నినాదం):** భారతదేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దడంలో ఆంబేద్కర్ కృషి మరువలేనిదని, సమాజంలో కులమతాలు పోవాలని కలలుకన్నా ఆంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే అసలైన నివాళి అని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. ఆంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జవహర్ నగర్ ప్రధాన చౌరస్తాలోనిఅంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా దళితులకు సమాజంలో సముచితస్థానం కల్పించిన గొప్ప తాత్వికుడని అన్నారు. అనంతరం పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, ఆడ్మిన్ ఎస్సై రాము నాయక్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, మాజీసర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సంగీతారాజశేఖర్, ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, మహనీయుల ఉత్సవ కమిటీసభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు



**జవహర్ నగర్, ఏప్రిల్ 14 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జవహర్ నగర్ లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, భాజపా నాయకుడు పానుగంటి బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే బాబాసాహెబ్ నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. జై భీమ్ నినాదాలతో జవహర్ నగర్ పరిసరాలు మారుమోగాయి.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు



**అల్వాల్, ఏప్రిల్ 14 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. లోతుకుంట.ఓల్డ్ ఆల్వాల్. లో బిజెపి నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలమాలవేసి కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరంకుశ మాధవ్, మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, నాయకులు మల్లికార్జున్ గౌడ్, కార్తీక్ గౌడ్, రామ్మోహన్, అనిల్ కుమార్, మైపాల్ రెడ్డి, కే రవి, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్‌లో కూల్చివేతలపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు





## హైడ్రా చర్యలు, ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం

## బీఆర్ఎస్ కార్యాలయం కూల్చివేత అన్యాయం అంటూ ఆదర్శ్ రెడ్డి ఆరోపణలు

**అమీన్‌పూర్, ఏప్రిల్ 14,(నినాదం):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐలాపూర్ గ్రామంలో జరిగిన కూల్చివేతలపై బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్‌కు చెందిన పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ భూమి పేరుతో అక్రమంగా కూల్చివేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఆ స్థలం 1954 నుండి వారి పూర్వీకుల సొంతమని, భూ భారతి పోర్టల్ సహా అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు పాల్పడటం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని విమర్శించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. మాణిక్ యాదవ్‌కు చెందిన కారును ధ్వంసం చేయడం, సిద్ధు అనే వ్యక్తి జీవనాధారం అయిన ఆర్ఓ ప్లాంట్‌ను కూల్చివేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న కొన్ని నిర్మాణాలను వదిలిపెట్టడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న కిరాయిదారులకు తమ సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం ఇవ్వకుండా హఠాత్తుగా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఇళ్లను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ రంగం ఇప్పటికే మందగమనం లో ఉన్న సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిజమైన ప్రభుత్వ భూములను గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, నర్సింహ, అప్పల భాస్కర్, మాజీ సర్పంచ్ రాజు, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, బిజిలిపురం రాజు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద రాజు, శివ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి






- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్, సాయి నగర్ ప్రాంతాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వానికి ప్రతీక అన్నారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు

# పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన చర్యలు




**చింతపల్లి, ఏప్రిల్ 14 (నినాదం)** మండలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న విస్తృత చర్యలు ప్రజల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటున్నాయి. ముఖ్యంగా మాల్ నుంచి మల్లెపల్లి వరకు విస్తరించిన నాగార్జునసాగర్-- హైదరాబాద్ రాష్ట్ర రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో పోలీసులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఈ రహదారి పై పెరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజా పాలన కార్యక్రమాల భాగంగా సుమారు 50 కిలోమీటర్ల మేర రహదారి ఇరువైపులా పెరిగిన గుబురు చెట్లను తొలగించారు. దీని వల్ల డ్రైవర్లకు దూరం స్పష్టంగా కనిపించేలా మారి ప్రమాదాల అవకాశాలు తగ్గేలా చర్యలు తీసుకున్నారు. అదనంగా ప్రమాదాలకు కారణమయ్యే మూలమలుపుల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ స్టాపర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అత్యంత ప్రమాదకర ప్రాంతాలైన మలుపుల వద్ద "నిదానంగా వెళ్లండి" అనే హెచ్చరికలతో పోలీస్ బొమ్మలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం విశేషం. ఇవి వాహనదారులకు అప్రమత్తత కలిగిస్తూ, వేగాన్ని నియంత్రించేందుకు దోహదపడుతున్నాయి. రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ బోర్డులు అమర్చడం ద్వారా భద్రతను మరింత పెంచారు. సీఐ రాజు ఆధ్వ ర్యంలో ఎస్సై రామ్మూర్తి మరియు పోలీస్ సిబ్బంది మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామస్థులతో నేరుగా మమేకమై ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలను వివరించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచుతున్నారు. అదనంగా పాఠశాలలు, కాలేజీల వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన చోట్ల స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ సమగ్ర చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతను ప్రధానంగా భావిస్తూ నిరంతరం కృషి చేస్తున్న పోలీస్ అధికారులను గ్రామస్థులు అభినందిస్తూ, ఈ చర్యలు మరింత విస్తరించాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగ నిర్మాతగా వ్యవహరించి భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగంతోని మనం జీవిస్తున్నామని ఆ మహనీయుడి అడుగుజాడల్లో మనమందరం నడాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగానికి లోబడి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ తోపాటు మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. లిరక్తదానం చేసిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్లిజమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అబాది జమ్మికుంట లో అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి రక్త దానం చేసిన పాడి కౌశిక్ రెడ్డి కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాది జమ్మికుంట అంబేద్కర్ యువజన సంఘం వారికి భారతరత్న బహుభాషా కోవిదుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన యువతకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ మైస శిరీష రవి, డాక్టర్ కొలుగూరి సురంజన్, కోలుగూరి సురేష్, చింతల శ్రీనివాస్, అజయ్ రావు, భోగం వెంకటేష్, జక్కే రవీందర్, శివ, శ్రీకాంత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బుగ్గారం, ఏప్రిల్ 14(నినాదం )** మంగళవారం నాడు 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకెళ్తే బుగ్గారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ అక్బర్ అధికారికంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ-రాజయ్య ఉపసర్పంచ్ జంగా లావణ్య-శ్రీనివాస్ వార్డు మెంబర్లు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అధ్యక్షుడు దూడ లక్ష్మణ్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో ఆర్థిక ,సామాజిక ,అసమానతలను చూసి వాటి నిర్మూలనకు కృషి చేశారని , వారు సమాజంలో అసమానతలు పోవాలంటే విద్య, చైతన్యం ద్వారానే సాధ్యమని, భారత రాజ్యాంగ నిర్మాణంలో తమ వంతు కృషి చేశారని రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేశారని , భారత దేశ మొదటి పరిపాలన విభాగంలో న్యాయ శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు చేశారని వారి ఆదర్శ భావాల వల్లే నేటికి సమానత్వం ,పౌరహక్కుల ,స్వేచ్ఛ జీవితాలు,అధికార హోదాలు , పదవులు ,ఇలా ఎన్నో అనుభవిస్తున్నాం అని చెప్పారు. వారి ఆదర్శ భావాలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి : ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 14 (నినాదం) :** దేవాలయాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని ఎం. మల్లేపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కూర్మాచల రామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన నూతనంగా నిర్మించనున్న ఆలయ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఉత్సవాల సందర్భంగా బరువైన రాళ్లను లాగే ఎడ్ల పందాల కోసం గడిగ రాజు విరాళంగా అందజేసిన రాళ్లను ఆయన ప్రారంభించారు. సుమారు పది జతలు ఎడ్లు ఈ పందెంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆయన గ్రామంలో మునగాల శారద వెంకటరమణ లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, వింజమూరు సర్పంచ్ యాచారం యాదయ్య గౌడ్, కురుమపల్లి సర్పంచ్ కట్ట మహేష్, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ,డి. శ్రీనివాస్ యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, గ్రామ వార్డు సభ్యులు గడిగ రాజు, మద్దెల మహేష్, నడిపి జంగయ్య, గడిగ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**హుజురాబాద్ , ఏప్రిల్ 14(నినాదం):** చెల్పూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు, పుర పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. ఆయన బాటలో నడుస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# రోడ్డు నియమాలు పాటించినపుడే ప్రాణాలకు రక్షణ

గతేడాది 200 మరణాలు...

హెల్మెట్ తప్పనిసరి; ప్రమాద బాధితులను ఆదుకుంటే రూ.25 వేల బహుమతి కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కోర్టు చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని రహదారి భద్రతపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి, రోడ్డు నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్, గత ఏడాది 200 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులే కాగా, హెల్మెట్ ధరించకపోవడం, ముగ్గురు ప్రయాణించడం ప్రధాన కారణాలన్నారు. పోలీసుల చర్యలతో ప్రమాదాల శాతం 17 శాతం తగ్గిందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25 వేల నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ప్రమాద బాధితులకు ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. అలాగే గుర్తుతెలియని వాహనాల ప్రమాదాల్లో బాధితులకు ప్రత్యేక ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. వివిధ సంఘాల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.

గాంధీనగర్‌లో

## అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**హుస్నాబాద్, ఏప్రిల్ 14(నినాదం);-** హుస్నాబాద్ మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. భారత రాజ్యాంగ రూపశిల్పిగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచిన అంబేడ్కర్ ఆశయాలను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీనగర్ గ్రామ సర్పంచ్ లిలిపోలు సంపత్‌లిలి ఈ కార్యక్రమానికి హాజరై, శాస్త్రోక్తంగా విగ్రహ స్థాపన కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, జ్ఞానప్రదాతగా అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు అజరామరమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో, సమానత్వంతో బతకాలనేది ఆయన ఆశయమని, ఆ ఆశయ సాధన దిశగా మనమందరం పయనించాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్ గ్రామంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన స్ఫూర్తిని రాబోయే తరాలకు అందిస్తామని స్పష్టం చేశారు. అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు మరియు విధివిధానాలు నేటికీ దేశ సమగ్రతకు మూలస్తంభాలుగా నిలుస్తున్నాయని సర్పంచ్ వివరించారు. విగ్రహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఆయన చూపిన బాటలో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమం అంబేడ్కర్ కమిటీ మరియు గ్రామస్తుల సమక్షంలో సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు, అంబేడ్కర్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

అత్యాధునిక చికిత్సతో

## యువతి ప్రాణాలు కాపాడిన డాక్టర్



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం )** 29 ఏళ్ల మహిళ ప్రాణాలను అత్యాధునిక జీవనాధార చికిత్స అయిన వీఏ,ఈసీఎంఓ ద్వారా విజయవంతంగా రక్షించింది. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి వైద్యుల బృందం. సెప్టిక్ షాక్ కారణంగా గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతిని, రక్తపోటు ప్రమాదకర స్థాయికి పడిపోయిన పరిస్థితిలో ఆమెను ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ నిపుణులు, కార్డియోథొరాసిక్, ఊపిరితిత్తుల విభాగాల వైద్యులతో కలిసి డా. ఎంవి. రావు మార్గ దర్శకత్వంలో వెంటనే ఈసీఎంఓ చికిత్స ప్రారంభించినట్లు క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్ అన్నారు. మంగళవారం రోజున యశోద హాస్పిటల్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ఈసీఎంఓ చికిత్స పద్ధతి తో రక్తాన్ని శరీరం బయట శుద్ధి చేసి ఆక్సిజన్ కలిపి మళ్లీ శరీరంలోకి పంపడం ద్వారా గుండె, ఊపిరితిత్తులకు విశ్రాంతి కల్పిస్తారని, తెలిపారు. ఆరు రోజుల చికిత్స అనంతరం, రోగి గుండె పనితీరు మెరుగుపడటంతో ఈసీఎంఓ తొలగించగా, ఆమెను స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈసీఎంఓ వంటి అత్యాధునిక చికిత్సలు కొద్ది ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో రోగులను అలాంటి సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం అత్యంత కీలకమని తెలిపారు. ఈ విలేకరుల సమావేశం వైద్యం తీసుకొన్న మౌనిక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే సమాజానికి దిక్సూచి



**మెట్‌పల్లి, ఏప్రిల్ 14(నినాదం):** పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు గుండేటి ప్రీతీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలే సమాజానికి నిజమైన మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు లభించాయని తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవడానికి రాజ్యాంగం కల్పించిన హక్కులే బలమని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం అంతర్జాతీయంగా అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, అందుకు అంబేద్కర్ గారి దూరదృష్టి, కృషి కారణమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు.

ముగిసిన మూడు రోజుల

## దేవతమూర్తుల కళ్యాణ వేడుకలు

అట్టహాసంగా హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవం

భారీగా తరలివచ్చిన భక్తులు ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ





**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి మహోత్స వాల కార్యక్రమంలో భాగంగా జమ్మికుంటలోని శ్రీ సత్య సాయి మందిరంలో శ్రీ సనాతన భాగవత భక్త సమాజం వారిచే 395వ దేవతా మూర్తుల మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మూడవ రోజు హనుమత్ సువర్చల కళ్యాణ మహో త్సవ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు రోజుల నుండి స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణం శివపార్వతుల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించామని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సాగిన శ్రీ కళ్యాణ మహోత్సవాలలో చివరిగా మంగళవారం హనుమత్ సువర్చల కళ్యాణ వేడుక నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాలామంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకిస్తూ ఆ స్వామివారి ఆశీస్సులు పొందారని పేర్కొన్నారు. భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమత్ సువర్చల కళ్యాణాన్ని వీక్షించి దేవతమూర్తులను దర్శించుకోవడం జరిగిందని తదనంతరం వేద బ్రాహ్మణుల చేత ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగిందని తెలియజేశారు. మూడు రోజులు భక్తులందరికీ చక్కటి వసతి సౌకర్యం కల్పించి మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని తెలిపారు. లోకకళ్యాణార్థం నిర్వహించిన మూడు రోజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల ప్రతిఫలం ప్రతి ఒక్కరి కి అందాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు సతీష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల వివిధ జిల్లాల అధ్యక్షులు , సమితి యువ సమన్వయకర్త సాయి మాధురి, సాయి సత్య శ్రీ సాయి నిత్య శ్రీ తదితర భక్తులు, సాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్

# 135వ జయంతి వేడుకలు



డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వై.సునీల్ రావు

**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం)** కరీంనగర్‌లో బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. 42వ డివిజన్ భగత్‌నగర్--సంజయ్‌నగర్‌లో ఆదర్శ, జైభీమ్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, స్థానికులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ సేవలు దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రజలు సార్థకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ, జై భీమ్ యూత్ క్లబ్ సభ్యులు.. అరికిల్ల శంకర్, దాసరి రమేష్, లట్టు, వరుణ్, బాలు, నరేందర్, జిత్తు, కనకరాజు, మల్లేష్, విజయ్, కృష్ణ, శేఖర్, ధనరాజ్, సంధ్యారాణి, విజయ్, ఆంజనేయులు, సలీం, హుస్సేన్, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందారం దద్దరిల్లింది...

## అంబేద్కర్ జయంతి ర్యాలీతో యువత జోష్



**హుస్నాబాద్ అక్కన్నపేట ఏప్రిల్ 14 (నినాదం);-** అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను యువత ఘనంగా నిర్వహించి భారీ ర్యాలీ చేపట్టి గ్రామ వీధులన్నీ సందడి చేశారు. అంబేద్కర్ నినాదాలతో గ్రామం మారుమోగింది. ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గ్రామ సర్పంచ్ సుగుర్తి శ్రీలత బాలరాజు,ఉప సర్పంచ్ లింగాల కనుకయ్య, మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లింగాల ఎల్లయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ చూపిన సమానత్వ, న్యాయం, హక్కుల మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, విద్య ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమని, సమాజంలో అసమానతలు తొలగించేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుతూ బాధ్యతలను కూడా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ సంఘ భవనంలో అంబేద్కర్ జయంతి



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నిర్వహించిన 135వ జయంతి కార్యక్రమంలో కూడా టీఎన్జీవో నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. విద్య, సంఘటితం, ఆందోళన అనే ఆయన సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. నోరులేని మేకలను మాత్రమే బలిచేస్తారు. గర్జించే సింహాలను ఎవరూ బలి ఇవ్వలేరు" అని పేర్కొంటూ, "అజ్ఞానవంతుడు మోసపోతాడు. విజ్ఞానవంతుడు మోసపోడు" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి వ్యక్తి చైతన్యం, స్వాభిమానంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, జిల్లా నాయకులు గంగారపు రమేష్, శంకర్ యాదవ్, సరిత, శైలజ, అజ్గార్ అలీ, కొండయ్య, అనిల్ కుమార్, సుధాకర్ రెడ్డి, పవన్ కుమార్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ సేవలు స్మరణీయం

**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం):** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనను రాజ్యాంగ నిర్మాతగా, దళితులు మరియు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడిగా కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, సర్పంచ్ వర్షిని, ఉప సర్పంచ్ సాయి శ్రీ శేఖర్, నాయకులు శేఖర్ గౌడ్, గడ్డం నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదేలు, ఉప చైర్మన్ తీర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

**రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్,కమ్యూనిటీ హాల్ ఏర్పాటు**

**అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి**



**పెద్దపల్లిరూరల్, ఏప్రిల్14(నినాదం):** రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాబా సాహెబ్ కు చిత్రపటానికి నివాళులు అర్పించారు.స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్,కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని,ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని,ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు.పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ని కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు,నిధులను అందిస్తుందని,ఎస్సీ,ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ,ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డి.సి.పి రాంరెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో అరైవ్ అలైవ్

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ, ఎమ్మెల్సీలు ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి ఐపిఎస్, కలెక్టర్, ఎస్పీ ఐఐటీ మేనేజ్మెంట్**



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్14 (నినాదం) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమం రెండవ రోజు (ఏప్రిల్ 14)న ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్స్పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని హెచ్చరించారు. “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత కార్యక్రమాలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువతే బలవుతున్నారని, ఇది సమాజానికి తీవ్ర నష్టం అని పేర్కొన్నారు. హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడే అత్యంత ముఖ్యమైన భద్రతా చర్యలని తెలిపారు. వేగ పరిమితులు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాదచారులు, సైకిల్ రైడర్లకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా “అరైవ్ అలైవ్” లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.

## కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్14 (నినాదం):** కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం పెద్దపల్లి కమాన్ ఏరియాలోని,ఆక్సిడెంట్ స్పాట్,ప్రమాదాలు అధికంగా జరుగుతున్న రోడ్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ఈ ప్రాంతంలో వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.ఒక ప్రమాదం ఒక కుటుంబానికి తీవ్ర మానసిక,ఆర్థిక భారం కలిగిస్తుందని,ప్రతి ప్రమాదాన్ని అత్యంత గంభీరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమాన్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయడం,రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ స్టికర్లు అమర్చడం ద్వారా విజిబిలిటీ పెంచాలని తెలిపారు.రోడ్డు భద్రతపై సమగ్ర చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ,ఏ.సి.పి.కృష్ణ,ట్రాఫిక్ సి.ఐ.అనిల్ కుమార్,ఎస్.ఐ.లక్ష్మణ్ రావు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 14( నినాదం) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా ,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు . యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు..

N NADAM CINEMA

# అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా

**ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5**



టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు.ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారం భం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం

## జురాసిక్ పార్క్ మూవీని

# వదులుకున్న శ్రీదేవి



హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులు కుంటారా డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హే తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

## డ్రాగన్ మూవీలో ..

# ఆలియా భట్



జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఫస్ట్ లుక్ విడుదల బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల




అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## రూటు మార్చిన

# ఎంఎస్ రాజు




ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787